Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 208 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 27 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## నీరవ్ మోదీకి మరోసారి చుక్కెదురు.. లండన్‌లో పిటిషన్ తిరస్కరణ




**ఇంటర్నెట్ డెస్క్:** పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి లండన్‌లో మరోసారి చుక్కెదురైంది. నీరవ్‌ను భారత్‌కు అప్పగించాలన్న కోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ ఆయన తరపు లాయర్లు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ఆఫ్ జస్టిస్ కింగ్స్ బెంచ్ డివిజన్ తిరస్కరించింది. పంజాబ్ నేషనల్ బ్యాంకును వేల కోట్ల మేర మోసగించిన కేసులో నిందితుడిగా ఉన్న నీరవ్ మోదీ ప్రస్తుతం బ్రిటన్ జైల్లో ఉన్నారు. ఆయనను స్వదేశానికి పంపించాలని భారత్ కోరగా గతేడాది అక్కడి కోర్టు అంగీకరించింది. అయితే, దీన్ని సవాలు చేస్తూ నీరవ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. భారత్ జైళ్లలో పరిస్థితులు, భద్రతపై భారత అధికారులు ఇచ్చిన హామీలు సందేహాస్పదమని వాదించారు. ఈ విషయంపై మరోసారి దృష్టి సారించాలని అన్నారు. కానీ కోర్టు నీరవ్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. గత ఆదేశాలను మళ్లీ సమీక్షించేందుకు కారణాలు ఏవీ లేవని పేర్కొంది. నీరవ్ మోదీ కేసులో సీబీఐ దర్యాప్తు చేపడుతోంది. ఆయనను భారత్‌కు రప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఆయనపై పలు కేసులు ఉండటంతో ఈడీ కూడా దర్యాప్తు జరుపుతోంది. పీఎన్‌బీ బ్యాంకుకు చెందిన లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్స్‌తో నీరవ్, ఆయన బంధువు మేహుల్ చోక్సీ భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడిన విషయం తెలిసిందే.

## మార్కాపురం బస్సు ప్రమాదం.. పలువురిని కాపాడిన బాలరాజు



**ప్రకాశం జిల్లా, (రాజధాని వార్తలు):** మార్కాపురం మండలం రాయవరం సమీపంలో ఘోర బస్సు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంలో 14 మంది సజీవ దహనమయ్యారు. అలాగే ఈ దుర్ఘటనలో మరో 25 మంది తీవ్రంగా గాయపడగా.. వారందరినీ వివిధ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ బస్సు ప్రమాదంలో పలువురిని బాలరాజు అనే వ్యక్తి రక్షించాడు. బస్సు అద్దాలు పగలగొట్టి పలువురు తోటి ప్రయాణికులను బాలరాజు రక్షించాడు. ఈ క్రమంలో అతడికి కూడా గాయలయ్యాయి. ప్రస్తుతం బాలరాజు మార్కాపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని సమాచారం. బాలరాజు కనిగిరి నియోజకవర్గంలోని హనుమంతుని పాడు మండలం తక్కెళ్లపాడు గ్రామనికి చెందిన వ్యక్తి అని తెలుస్తోంది. అతడు బస్సు అద్దాలు బ్రేక్ చేయకపోయి ఉంటే మరికొందరు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయేవారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గాఢ నిద్రలో ఉండగా పెద్ద శబ్దం రావడం, క్షణాల్లో మంటలు, దట్టమైన పొగ బస్సును చుట్టుముట్టాయని బాధితులు చెబుతున్నారు. ఈ క్రమంలో కొందరు బస్సు అద్దాలు పగలకొట్టి బయటకు దూకేశారు. అలానే బాలరాజు అనే ప్రయాణికుడు మరోవైపు బస్సు అద్దాలను పగలగొట్టి.. కొందరి ప్రయాణికులను బయటకు పంపాడు. మార్కాపురం బస్సు ప్రమాద ఘటన అనేక కుటుంబాల్లో విషాదం నింపింది. ఈ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## శివయ్య సేవలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లను రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ కార్యనిర్వహణాధి కారి బీకే వెంకటేశులు సాదరంగా ఆహ్వానించి రాహు కేతు పూజలు, అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బీకే వెంకటేశులు, ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈవో మోహన్, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపి ఆర్ఓ రవి పాల్గొన్నారు.

## విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో రెండవ అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శన









**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతిలోని విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో రెండవ అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శన నిర్వహించారు.

ఈ ప్రదర్శనను విట్-ఏపీ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా.పి.ఆరుల్మొళివర్మన్ మరియు రిజిస్ట్రార్ డా.జగదీశ్ చంద్ర ముదిగంటి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో అమెరికా, యుకె, నెథర్లాండ్స్, స్విజర్లాండ్, సింగపూర్, కెనడా, ఫ్రాన్స్, న్యూజిలాండ్, ఇటలీ, ఆస్ట్రేలియా వంటి దేశాలనుండి ప్రముఖ విద్యాసంస్థలు తమ స్టాళ్ళను ఏర్పాటు చేసి, విదేశాలలో ఉన్నత విద్య అవకాశాలు, ఉపకార వేతనాల సమాచారం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ ప్రదర్శనలో 62 అంతర్జాతీయ విద్యాసంస్థలు పాల్గొన్నాయి.

## ఆస్పత్రిలో సోనియా గాంధీ.. హెల్త్ బులిటిన్ విడుదల




**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. మార్చి 24వ తేదీ రాత్రి 10.22 గంటల ప్రాంతంలో జ్వరం కారణంగా ఆమె న్యూఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చేరారు. ప్రత్యేక వైద్యుల బృందం పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోనియా ఆరోగ్యానికి సంబంధించి గంగారాం ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ విజయ్ స్వరూప్ గురువారం హెల్త్ బులిటిన్ విడుదల చేశారు. సోనియా ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. చికిత్సకు సోనియా ఆరోగ్యం సహకరిస్తోందని వెల్లడించారు. ఆమెకు సీనియర్ డాక్టర్ల బృందం చికిత్స అందిస్తోందని, ఇంకా పర్యవేక్షణ అవసరం ఉందని తెలిపారు. కాగా, డాక్టర్లు సిస్టమేటిక్ ఇన్‌ఫెక్షన్‌ను నయం చేయడానికి సోనియాకు యాంటీ బయాటిక్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మరికొన్ని రోజులు ఆమెను ఆస్పత్రిలోనే ఉంచి చికిత్స అందించే అవకాశం ఉంది.

## క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వివరించిన మంత్రి కొలుసు పార్థసారధి




**అమరావతి, (రాజధాని వార్తలు):** తే.26-03-2026 దీ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 1383వ (46వ) క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.

**హోం శాఖ:**

గుంటూరు జిల్లా నీరుకొండలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి 60 మీటర్ల ఎత్తు వరకు 'అకడమిక్ భవనాలు' నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఏపి ఫైర్ సర్వీసెస్ చట్టం ప్రకారం మరియు నిపుణుల కమిటీ సిఫార్సు చేసిన అగ్ని మరియు జీవ భద్రతా చర్యలన్నింటినీ తప్పనిసరిగా పాటించాలని నిర్దేశించారు. సాధారణంగా నేషనల్ బిల్డింగ్ కోడ్ 2016 నిబంధనల ప్రకారం విద్యాసంస్థల భవనాలు 30 మీటర్ల ఎత్తు వరకే ఉండాలి. అయితే వర్సిటీలో ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించడానికి, అందుబాటులో ఉన్న కొద్దిపాటి స్థలాన్ని పూర్తిగా వాడుకుని పెరుగుతున్న విద్యార్థుల రద్దీకి తగ్గట్లు భవనాలు నిర్మించడానికి ఈ ఎత్తు సడలింపు అవసరమని ప్రభుత్వం భావించింది. దీనికోసం మున్సిపల్, అగ్నిమాపక శాఖలతో చర్చించి ఈ అనుమతి ఇచ్చారు. నిర్మాణం పూర్తయ్యాక కూడా ఎప్పటికప్పుడు ఫైర్ ఎన్ఓసీ రెన్యువల్ చేయించుకోవడం, ఆకస్మిక తనిఖీలు చేయడం తప్పనిసరి.

**న్యాయ శాఖ (కోర్టులు):**

గౌరవ హైకోర్టు ప్రతిపాదించిన విధంగా 96 కొత్త కోర్టులు ఏర్పాటు చేయడానికి మరియు వాటికి నామకరణం చేయడానికి, అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులకు అవసరమైన 1730 పోస్టులు సృష్టించడానికి, ప్రతి కోర్టులో మసాల్చి సేవలను అడ్మిన్ ఖర్చుల్లో భాగంగా అవసరమేరకు వినియోగించడానికి, మరియు న్యాయాధికారుల పోస్టుల సంఖ్యను సంబంధిత కేడర్ స్ట్రెంత్‌లో చేర్చడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. "ఏ కేసు కూడా ఐదేళ్లకు మించి పెండింగ్‌లో ఉండకూడదు, ప్రతి పది లక్షల జనాభాకు 50 మంది జడ్జీలు ఉండాలి" అని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. 2011 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 2500 కోర్టులు ఉండాలి, కేసుల సంఖ్యను బట్టి చూసుకుంటే కనీసం 1420 నుంచి 1500 కోర్టులు అవసరం. 2025 నాటికి రాష్ట్రంలో పెండింగ్ కేసుల సంఖ్య ఏకంగా 8.9 లక్షలు దాటిపోయింది. అందుకే ముందుగా ఫేజ్-1 కింద ఈ 96 కోర్టులను తక్షణమే మంజూరు చేశారు.

**పరిశ్రమలు & వాణిజ్యం (మైన్స్):** వడ్డెర సంఘాలకు క్వారీ లీజులు ప్రాధాన్య ఎంపిక ప్రాతిపదికన కేటాయించడానికి మరియు ప్రీమియం మొత్తం మరియు సినరేజీ ఫీజులో 50% రాయితీ ఇవ్వడానికి ప్రతిపాదిత మార్గదర్శకాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వడ్డెర సామాజిక వర్గం తరతరాలుగా ఎక్కువ మంది రోడ్డు మెటల్, కంకర, రాళ్లు కొట్టే పనుల్లో ఉన్నారు. అయితే 2022లో అప్పటి ప్రభుత్వం క్వారీలను వేలం (ఆక్షన్) పద్ధతిలో ఇవ్వడం మొదలుపెట్టాక.. వడ్డెరలకు తీవ్ర అన్యాయం జరిగింది. గడచిన రెండున్నరేళ్లలో 300కు పైగా వడ్డెర సంఘాలున్నా ఒక్క లీజు కూడా వాళ్లకు దక్కలేదు. వాళ్ల జీవనోపాధిని కాపాడేందుకు 2025 మైనర్ మినరల్ పాలసీలో పాత పద్ధతిని తిరిగి తెచ్చారు. దీనిద్వారా 15 శాతం క్వారీలను (ఒక సొసైటీకి గరిష్టంగా 12 హెక్టార్లు) వడ్డెరలకు రిజర్వ్ చేస్తారు. ఈ లీజులను వేరే వాళ్లకు అమ్ముకోవడానికి మాత్రం వీల్లేదు.

**వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ :**

చిత్తూరు జిల్లా కుప్పంలో జి.ఓ.ఎంఎస్.నం.04, BCW(B) శాఖ, తేదీ:06.05.2025 ద్వారా కొత్తగా మంజూరైన మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్)లో ఇప్పటికే మంజూరైన పోస్టులకు (9 టీచింగ్ + 17 నాన్-టీచింగ్) అదనంగా - 1 PET పోస్ట్ నెలకు రూ.16,350/- గెస్ట్ బేసిస్‌లో, 1 స్టాఫ్ నర్స్ పోస్ట్ నెలకు రూ.19,350/- గెస్ట్ బేసిస్‌లో, మరియు 1 రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ నెలకు రూ.15,000/- అవుట్‌సోర్సింగ్ బేసిస్‌లో మంజూరు చేయడానికి మరియు సదరు జి.ఓ. ఉత్తర్వులకు ఆమోదం తెలిపింది. కుప్పం నియోజకవర్గంలో ఇప్పటిదాకా బాలికల కోసం ప్రత్యేకంగా ఒక్క బీసీ రెసిడెన్షియల్ స్కూల్ కూడా లేదు. వెనుకబడిన వర్గాల ఆడపిల్లలకు మెరుగైన చదువు, వసతి కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కొత్త స్కూలును తెచ్చారు. ఆర్థిక శాఖ అనుమతితో తీసుకొచ్చిన ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను విజయవాడలోని MJPAPBCWR విద్యా సంస్థల సొసైటీ చూసుకుంటుంది.

**పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ:**

ఏపి మునిసిపాలిటీస్ యాక్ట్, 1965లోని సెక్షన్ 387-A మరియు మునిసిపల్ కార్పొరేషన్స్ యాక్ట్, 1955లోని సెక్షన్ 679-E కింద కల్పించిన అధికారాలను వినియోగించి, పురపాలక మరియు మునిసిపల్ కార్పొరేషన్లలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై పేరుకుపోయిన వడ్డీని ఒక్కసారి మాత్రమే వర్తించే చర్యగా మాఫీ చేయడానికి జారీ చేసిన జి.ఓ.ఎంఎస్.నం.58, MA&UD(C) శాఖ, తేదీ: 16.03.2026 ఉత్తర్వులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ మాఫీ అనేది పేరుకుపోయిన వడ్డీలో సగానికి (50%) మాత్రమే వర్తిస్తుంది. అంటే పన్ను బకాయి మొత్తంతో పాటు మిగిలిన 50% వడ్డీని ఒకేసారి చెల్లిస్తేనే ఈ ప్రయోజనం కలుగుతుంది. ఈ ఆఫర్ మార్చి 31, 2026 వరకే ఉంటుంది. 15వ ఆర్థిక సంఘం నిబంధనల ప్రకారం మున్సిపాలిటీల్లో పన్నుల వసూళ్ల వృద్ధి రేటు బాగుండాలి, కానీ మన రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో 76 సంస్థలు వసూళ్లలో వెనుకబడ్డాయి. సుమారు రూ. 2,409 కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో, టాక్స్ కట్టేవారికి భారం తగ్గించి వసూళ్లు పెంచుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు.

**పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ (అమరావతికి స్పష్టమైన చట్టబద్ధత):**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్-5ను సవరించాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఏపీ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సవరణల ప్రతిపాదనల కింద: ఎ) సెక్షన్ 5లోని సబ్-సెక్షన్ (2)లో "అమరావతి వద్ద (at Amaravati)" అనే పదాన్ని చేర్చాలని; మరియు బి) సెక్షన్-5 వివరణకు "మరియు అమరావతి అనగా ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం, 2014 కింద నోటిఫై చేయబడిన రాజధాని నగర ప్రాం

(మిగతా 8వ పేజీలో)

# దృష్టిహీన క్రీడాకారుడు అజేష్‌కు రూ.30,000 ఆర్థిక సాయం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో గోల్బాల్ క్రీడలో ప్రతిభ కనబరిచిన దృష్టిహీన క్రీడాకారుడు ఎం.అజేష్‌కు రూ.30,000 ఆర్థిక సాయం అందజేశారు. ఇండియన్ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2026 ఏప్రిల్ 6 నుండి 10 వరకు టర్కీలోని ఆంటాల్యాలో జరగనున్న అంతర్జాతీయ గోల్బాల్ టోర్నమెంట్‌కు అజేష్ భారత జట్టుకు ఎంపికయ్యాడు. అతను ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో జరిగిన పోటీల్లో పాల్గొని విజయం సాధించి ఈ స్థాయికి చేరుకున్నాడు. ఈ పోటీల్లో పాల్గొనడానికి సుమారు రూ80,000 వరకు ఖర్చు అవుతుందని, అందులో ఎంట్రీ ఫీజు, విమాన ప్రయాణం, వీసా, కిట్ మరియు ఇతర ఖర్చులు ఉంటాయని సంబంధిత సంస్థ తెలిపింది. పేద కుటుంబానికి చెందిన అజేష్‌కు ఈ ఖర్చులు భారంగా మారడంతో, పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ సభ్యులు తక్షణమే స్పందించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని పవర్ యూత్ స్వచ్ఛద సేవా సొసైటీ కార్యాలయంలో అజేష్‌కు రూ.30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు కోగిలి రమేశ్ రాజు, అధ్యక్షులు వెంకట సూర్య మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, అజేష్ లాంటి యువ క్రీడాకారులు దేశానికి గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సాయికుమార్, ప్రకాష్, ధనలక్ష్మి, బాలాజీ, వెంకట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి స్వల్ప అస్వస్థత


**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి అనారోగ్యం. రాయ వేలూరు సీఎంసీలో నాలుగు రోజులుగా చికిత్స. కొద్దిరోజులుగా న్యూరో సమస్యతో బాధపడుతున్న కోటంరెడ్డి. ఇటీవల కేరళలో ఆయుర్వేద చికిత్స తీసుకున్న ఎమ్మెల్యే. మళ్లీ సమస్య పునరావృతం కావడంతో చికిత్స. నాలుగు రోజులుగా కొనసాగుతున్న చికిత్స. మరో వారం రోజుల పాటు ఆస్పత్రిలోనే ఉండాలని వైద్యుల సూచన.

# పార్వతీపురం పారిశుధ్య ప్రక్షాళన షురూ

**- ప్రతి మురుగునీటి కాలువ శుభ్రపరచి తీరాల్సిందే - మునిసిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు పెద్ద పీట - పరిశుభ్రమైన వాతావరణమే ప్రజారోగ్యానికి పునాది : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**






**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** ఎన్నో ఏళ్లుగా అపారిశుధ్యంగా ఉన్న పార్వతీపురం మురుగునీటి వ్యవస్థకు ప్రక్షాలన షురూ అయింది. పార్వతీపురం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి చొరవతో గబ్బు కొట్టే ప్రదేశాలన్నీ పరిశుభ్రంగా మారుతున్నాయి. పార్వతీపురం పట్టణ ప్రక్షాళనలో భాగంగా స్థానిక గౌడ వీధి సమీపంలో గల మురుగునీటి కాలువ లోని సిల్ట్ (మట్టి) తొలగింపు పనులను బుధవారం కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అధికారులకు, పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు, మార్గదర్శకాలు జారీచేశారు. పట్టణం లోని ప్రతి మురుగునీటి కాలువను శుభ్రపరచి తీరాల్సిందేనని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు పెద్ద పీట వేస్తూ, మురుగునీటి కాలువలన్నీ శుభ్రపడేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఉద్బోధించారు. కాలువల్లో ప్లాస్టిక్ లేకుండా శుభ్రపరచాలని, పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో మురుగునీరు ఎక్కడా నిల్వ లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలువల్లో సిల్ట్ (మట్టి) తొలగింపు పనులు నిరంతరం చేపట్టాలని, డ్రైనేజీ శుభ్రత పనులు శాస్త్రీయ విధానంలో నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు ఉదయం నిర్దేశిత సమయానికే పూర్తి కావాలని, మేజర్, మైనర్ కాలువల ఇరువైపులా మొక్కలు నాటి పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. మురుగునీటి వ్యవస్థ మెరుగ్గా ఉండేందుకు ప్రజలు కూడా బాధ్యత వహించాలని, కాలువల్లో ప్లాస్టిక్, వ్యర్థాలు వేయకుండా ప్రజలు, వ్యాపారస్తులు బాధ్యత వహించాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, తొలిసారిగా హెచ్చరికలు జారీ చేయాలని, అయినప్పటికీ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. పరిశుభ్రమైన వాతావరణమే ప్రజారోగ్యానికి పునాది అని, ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మునిసిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు, పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన గంట్ల... మర్యాదపూర్వకంగా నమస్కారం

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్‌ను జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డాక్‌యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బుధవా రం ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి విచ్చేసిన గవర్న ర్‌ను కలిసి గంట్ల శ్రీనుబాబు సాదరంగా నమస్కరించారు. అలాగే ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిగా జర్నలిస్టు సంఘం నేతగా తన వివరాలను గవర్నర్‌కు తెలియజేశారు. గవర్నర్ కూడా ఎంతో సానుకూలంగా స్పందించి అభినం దించారు.



# వీఎస్‌యూ వసతి గృహంలో వీసీ ఆకస్మిక తనిఖీ : విద్యార్థులతో కలిసి అల్పాహారం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఉదయం యూనివర్సిటీలోని పురుషుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటశాల, స్టోర్ రూమ్ మరియు పరిసరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.
ఆహార నాణ్యత పరిశీలన: వంట గదిలో ఆహార పదార్థాల తయారీ విధానాన్ని, మెనూ అమలును వీసీ స్వయంగా పర్యవేక్షించారు.
విద్యార్థులతో ముఖాముఖి: స్వయంగా విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఆయన, భోజన నాణ్యత మరియు వసతులపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.
శుభ్రతపై ఆదేశాలు: వసతి గృహాలలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, “విద్యార్థుల ఆరోగ్యం బాగుంటేనే వారు చదువుపై దృష్టి సారించగలరు. వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది” అని ఆయన పేర్కొన్నారు. భోజనం లేదా వసతులకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే నిస్సంకోచంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ పర్యటనలో విశ్వవిద్యాలయ అధికారులు, వసతి గృహ నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల రోల్స్ మ్యాపింగ్, ఫారమ్‌ల పరిశీలన పక్కాగా జరుగుతోంది

**- పెరిగిన ఓటర్ల నమోదు : జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత**

**- రాజకీయ పార్టీలతో సమగ్ర సమీక్ష సమావేశం**





**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలో ఎన్నికల రోల్స్ మ్యాపింగ్, ఫారమ్‌ల పరిశీలన పక్కాగా జరుగుతోందని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత అన్నారు. బుధవారం ఆమె ఛాంబర్‌లో జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగేందుకు రాజకీయ పార్టీలతో సమన్వయం అత్యంత కీలకమని డిఆర్ఓ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఎన్నికల రోల్ డేటాను 2025 డేటాతో బూత్ లెవల్ అధికారి యాప్‌లో మ్యాపింగ్ చేసే ప్రక్రియ వేగవంతంగ జరుగుతోందని వివరించారు. జిల్లాలో 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేసి రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. అలాగే గతేడాది జనవరి నుండి ఈ సంవత్సరం మార్చి 25 నాటికి సుమారు 4వేల మంది ఓటర్లగా నమోదు చేసుకున్నారని అన్నారు. అందిన ఫారమ్‌లు, తిరస్కరించినవి, ఆమోదించినవి, ఎన్‌రోల్‌మెంట్ ఇన్‌క్లూజన్‌కు పంపినవి, పెండింగ్‌లో ఉన్నవి వంటి అంశాలను నియోజకవర్గాల వారీగా పార్టీల ప్రతినిధులకు వివరించారు. పెండింగ్ ఫారమ్‌లను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫామ్ ను ప్రతీ ఇంటికీ ఇవ్వడం జరుగుతోందని డిఆర్ఓ చెప్పారు. ఓటు ఉన్న ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా స్థానికతను నిర్ధారిస్తూ డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను ఇక్కడ కూడా అమలు చేస్తే అసలు ఓటర్ల సంఖ్యను గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల రోల్స్ సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా పాల్గొని, లోపాలు ఉన్నట్లయితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకు రావాలని డిఆర్ఓ సూచించారు. ఓటర్ల జాబితాల ఖచ్చితత్వం కోసం పార్టీల సహకారం అవసర మని పేర్కొన్నారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులు పాల్గొని, ఎన్నికల రోల్స్ మ్యాపింగ్, ఫారమ్‌ల పరిశీలన, పెండింగ్ అంశాలపై తమ సూచనలు, అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉండే ఓటర్లలో సగానికి పైగా గ్రామాల్లో ఉండడం లేదని, వివిధ ప్రాంతాల్లో ఉంటున్నారని, ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్లు వేయడానికి వస్తున్నారని అలాంటి వారిని గుర్తించాలని పార్టీ ప్రతినిధులు డిఆర్ఓ ను కోరారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ప్రతినిధి పైల. శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి గొట్టాపు. వెంకట నాయుడు, బీజేపీ పార్టీ ప్రతినిధి సి.బాలాజిరావు, వైసీపీ పార్టీ ప్రతినిధి యం. ప్రకాశరావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి వంగల. దాలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# “ఆయువు భరోసా” అండ

**- ఎస్ యానం ప్రజల ఆరోగ్యానికి ‘వేదాంత-కిమ్స్’ భరోసా - ఉచిత హెల్త్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అనారోగ్యం బారిన పడి లక్షలాది రూపాయలు వెచ్చించి వైద్య సేవలు పొందలేని పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించి వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో సేవా సంస్థల సహకారంతో అందిస్తున్న “ఆయువు భరోసా” అండగా నిలుస్తుందని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్.యానంలో బుధవారం వేదాంత సంస్థ ఆర్థిక సహాయంతో, కిమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్.యానం గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా కేటాయించిన ‘ఆయువు భరోసా’ ఉచిత హెల్త్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. వైద్యం కోసం పేద కుటుంబాలు అప్పుల పాలు కాకూడదనే ఉన్నతమైన ఆశయంతో ఈ ఉచిత హెల్త్ కార్డులను అందిస్తున్నామని వీటి ద్వారా కార్పొరేట్ స్థాయి చికిత్సను పేద ప్రజలు ఉచితంగా పొందవచ్చునన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణకు వేదాంత మరియు కిమ్స్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ఈ కార్డుల ద్వారా అత్యున్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ వైద్యాన్ని గ్రామ ప్రజలు ఉచితంగా పొందవచ్చని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి పేదవాడి ఆరోగ్యానికి పూర్తి రక్షణ కల్పిస్తున్నారని గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ముందస్తు ఆరోగ్య పరీక్షల ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేదాంత సంస్థ ప్రతినిధులు, కిమ్స్ ఆసుపత్రి వైద్య బృందం, ఎస్.యానం గ్రామ ప్రజాప్రతినిధులు, మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేటు వైద్యశాలలు

## - బాధితుడి ఫిర్యాదుతో తనిఖీలు చేసిన అధికారులు




**ప్రకాశం జిల్లా, (రాజధాని వార్తలు):** ప్రైవేట్ దవాఖానాలో ఖరీదైన వైద్యం అయినా కానీ ప్రజలు మెరుగైన వైద్య సేవలుంటాయని పరుగులు తీస్తుంటారు. అయితే కొన్ని వైద్యశాలలు ఇదే అదునుగా దోపిడీ చేయడమే కాక కాలం చెల్లిన మందులు అమ్మకం చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు. ఇది మార్కా పురం జిల్లా కంభంలో చోటు చేసుకున్న ఘటన. కంభం మండలం లోని మల్లికార్జున సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌లో కాలం చెల్లిన మందులు అమ్మకం చేశారు. వివరాల్లోకి వెళితే కంభం అర్బన్ కాలనీకి చెందిన షేక్ ఫరీద్ తన 18 నెలల పాప జోహకు జ్వరం రావడంతో పట్టణంలోని మల్లికార్జున మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌కు 6వ తేదీ తీసుకొని వెళ్ళాడు. అక్కడ వైద్య పరీక్షలు చేసి చికిత్స అనంతరం పాప బలహీనముగా ఉందని హాస్పిటల్‌లోని మందుల షాపులో సిరప్ కొన్నారు. అక్కడి నుండి ఇంటికి వచ్చి 9వ తేదీ సిరపు చిన్నారి తాపించడంతో వాంతులు, విరోచనాలు అయ్యాయి. తల్లిదండ్రులు సిరపును పరిశీలించగా అప్పటికే కాలం చెల్లిపోయిందని గమనించారు. వెంటనే హుటాహుటిన మల్లికార్జున మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ తీసుకొని వెళ్లగా మరల ట్రీట్మెంట్ చేసి రక్త పరీక్షలు చేయించమన్నారు. పాప తల్లిదండ్రులు సిరప్ వికటించడంతోనే పాప తల్లడిల్లి పోతుందని వైద్యులను తల్లిదండ్రులు ప్రశ్నించగా డాక్టరు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి, అక్కడ వైద్య పరీక్షలు చేయించారు. వైద్యులు కాలం చెల్లిన సిరపు తాపించడం వలన ఇలా జరిగి ఉండవచ్చునీ అని దానివలన చిన్నారికి వాంతులు విరోచనాలు అవుతున్నాయని వైద్యులు తెలిపారు. చిన్నారి తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ ప్రజల ప్రాణా లతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి ప్రైవేటు వైద్యశాలల మీద చర్యలు తీసుకోవాలని పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసి, అనం తరం జిల్లా వైద్యశాఖాధికారికి ఫిర్యాదు చేశారు. కాలం చెల్లిన ఔషధం అమ్మకంపై సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్తకు, బాధితుడి ఫిర్యాదుకు స్పందించిన జిల్లా వైద్యశాఖాధికారి శ్రీవాణి ఆదేశాల మేరకు తురిమిళ్ళ మెడికల్ ఆఫీసర్ వారి బృందంతో మల్లికార్జున మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గతంలో ఒక పర్యాయం తనిఖీలు చేపట్టారు. తిరిగి మరల మంగళవారం 25వ తేదీన హాస్పిటల్ నందు తనిఖీలు చేపట్టారు. తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు జిల్లా అధికారులకు అందిస్తామని తనిఖీ చేసిన వైద్యులు విలేకరులకు తెలిపారు.

# ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెలరేగిన మంటలు

## - సకాలంలో సమాచారం అందించిన సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి - స్పందించిన అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులు





**గూడూరు, (రాజధాని వార్తలు):** నిత్యం వాహన రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మంటల పక్కనే 11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. ఎదురుగా అనేక దుకాణాలున్నాయి. వారందరూ మంటలు వ్యాపిస్తుంటే తమాషా చూస్తున్నారు. అప్పుడే ఆ ప్రాంతానికి బైక్ రిపేర్ కోసం సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా అక్కడికి వచ్చారు. పరిస్థితిని గమనించారు. అగ్నిమాపక శాఖ కార్యాలయానికి సమాచారం అందించారు. ఐదు నిమిషాల్లో అగ్నిమాపక శాఖ వాహనం సంఘటన స్థలానికి వచ్చేసింది. వెంటనే మంటలను అదుపు చేశారు. అలాగే విద్యుత్ శాఖ ఏఈకి చరవాణిలో సమాచారం అందించగా ఐదుమంది సిబ్బందిని పంపించి కొద్దిసేపు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈ సందర్భంగా సీపీఐ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ 11 కేవీ ట్రాన్స్ ఫార్మర్ వద్ద పరిసర ప్రాంతాల దుకాణదారులు వ్యర్థాలు పడవేయడం, దారినపోయే వారు బహుశా సిగరెట్ ముక్క ఆ చెత్తపై విసిరేయడం వలన మంటలు వ్యాపించి ఉండొచ్చన్నారు. వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు స్పందించి మంటలను ఆర్పేయడంతో పెను ప్రమాదం తపిందన్నారు. ఈ ప్రాంతం నిత్యం వాహన రాకపోకలతో రద్దీగా ఉంటుందని, విద్యుత్ వైర్లు తెగి పడి ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ పేలి ఉన్నా పెను ప్రమాదమే సంభవించి ఉండేదన్నారు.

మున్సిపల్ అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జమాలుల్లా వెంట స్థానిక దినపత్రిక పాత్రికేయులు నరసింహారావు ఉన్నారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించిన అగ్నిమాపక శాఖ అధికారులకు, విద్యుత్ శాఖ ఏఈ శ్వేతకు కృతజ్ఞతలు తెలిపారు. మంటలు ఆర్పిన వారిలో గూడూరు అగ్నిమాపక శాఖ అధికారి డి.వి.రమణయ్య, ఎల్ఎఫ్ డి.విజయ్ కుమార్, పి.ప్రదీప్, డ్రైవర్ శ్రీహరి, ఆపరేటర్ కె.రవీంద్ర రెడ్డి, ఫైర్‌మెన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారామస్వామి వారి మహాకుంభాభిషేక మహోత్సవం

**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి రూరల్ మండలం ముచ్చివోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామస్వామి వారి దివ్యదేవాలయం మహా కుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు విచ్చేశారు. వారికి ముచ్చివోలు గ్రామం గ్రామ పెద్దలు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజలతో పాటు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు వారిని స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చలమయ్య, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, మనోహర్ రెడ్డి, గురునాథం రెడ్డి, దండి రాఘవయ్య, నరసయ్య, రామయ్య, మురళి మోహన్ రెడ్డి, రమేష్, వెంకట రామానాయుడు, హరి ప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి, మరియు పట్టణ ప్రముఖులు మొగరాల గణేష్, కొల్లూరు హరినాథ్ నాయుడు, సుధీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ, (రాజధాని వార్తలు):** గొడారి గుంటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన సవరం దాసుకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. అలాగే సూర్యరావుపేట గ్రామానికి చెందిన అల్లిపల్లి అమరావతి కి రూ. 1 లక్ష చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అవసరమైన సహాయం త్వరితగతిన అందిస్తూ ప్రజలను ఆదుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు, శిరంగు శ్రీనివాస్, ఓసుపల్లి రాజేశ్వరి, మాదారపు తాతాజీ, సోదే ముసలయ్య, బత్తిన దొరబాబు, బురయ్య, దాసరి శివ, జీని శ్రీనివాస్, పెరికల గౌతమ్, రామ్సు, పీజీ, దూడల నారాయుడు, మీసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రశేఖర స్వామి కళ్యాణ ఆహ్వాన పత్రికలు విడుదల



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ విశ్వేశ్వర చంద్రశేఖర స్వామి కళ్యాణ మహోత్సవాలకు సంబంధించి ఆహ్వాన కరపత్రాల ఆవిష్కరణ కార్య క్రమం బుధవారం సాయంత్రం చేపట్టారు. ఆలయంలో ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే రెండవ తేదీ వరకు జరుగనున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవాలకు గానూ జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే జగదీశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్ 27వ తేదీన స్వామి వారి దివ్య కళ్యాణ పూజలు, 30న స్వామివారి రథోత్సవం, మే రెండవ తేదీన స్వామివారి అమ్మవార్ల, శ్రీ పుష్పయాగ పూజలు అతి వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ వేడుకల్లో భక్తులు ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అధికారి కోరారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవాల కరపత్రికలను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జట్ల యుగంధర్ సర్వేశ్వరరావు, ఆలయ ధర్మకర్తలచే ఆవిష్కరించారు.

# వైఆర్ఎల్ విద్యార్థులు 86 మందికి ఉద్యోగాలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** వికాస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రాంగణ ఎంపికలో 86 మంది వై.ఆర్.ఎల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బుధవారం సామర్లకోట బ్రౌన్ పేటలోని వై ఆర్ ఎల్ కళాశాలలో కాకినాడ వికాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్‌లో వై.ఆర్.ఎల్ కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం చదువుతున్న 103 మంది విద్యార్థిని, విద్యార్థులు రాత పరీక్షకు హాజరు కాగా యుందాయ్ హుండాయ్ -6, టీవీఎస్ సుందరం - 11, ఇసుజి - 21, ఫోక్స్కాన్ - 48 కంపెనీల్లో మొత్తం 86 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఎంపికైన 86 మంది విద్యార్థులకు జీతంతో పాటు వివిధ సౌకర్యములు కల్పిస్తామని కంపెని హెచ్ఆర్‌లు తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన 86 మంది విద్యార్థిని విద్యార్థులకు వైఆర్.ఎల్ కళాశాల చైర్మన్ డా.వై మాణిక్యం, మేనేజింగ్ డైరక్టర్ వై రవిచంద్, ప్రిన్సిపాల్ వై లావణ్య, ఇన్చార్జి ప్రిన్సిపాల్ వై జగదీష్, ఎఓ ఎ దుర్గాప్రసాద్ అభినందించారు.

# కొంగోడులో సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం




**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం కొంగోడు గ్రామంలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎంఎఫ్ఎల్) ఆధ్వర్యంలో బుధవారం సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎఫ్ఎల్ అడిషనల్ మేనేజర్ టి.కిషోర్ బాబు, మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిసాన్ సంఘోష్టి, పీఎం-ప్రణామ్ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. రైతులకు సేంద్రియ వ్యవసాయ ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారం పెరిగి, పంటల దిగుబడులు మెరుగుపడటమే కాకుండా ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి అవుతుందని వివరించారు. ఈ కార్యక్ర మంలో విజయ్ కంపోస్ట్ ఆర్గానిక్ మెన్యూర్, ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మెన్యూర్ (పిడిఎం), విజయ్ నీమ్ ఎరువులను ప్రదర్శించి, వాటి వాడకం, ప్రయోజనాలపై రైతులకు వివరించారు. గ్రామ సర్పంచ్ నక్క అప్పల స్వామి, స్థానిక రైతులు, వ్యవసాయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓవర్ బ్రిడ్జి భూసేకరణకు సహకరించాలి : ట్రైనీ సహాయ కలెక్టర్ మనీషా





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం జి మేడ పాడు గ్రామంలో నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి భూసేకరణకు రైతులు సహకరించాలని ట్రైనింగ్ అసిస్టెంట్ కలెక్టర్ మనీషా పిలుపునిచ్చారు. సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామంలో బుధవారం సాయంత్రం దీనిపై గ్రామసభను పెద్దాపురం ఇన్చార్జ్ ఆర్డిఓ ఎన్ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ఆర్డిఓ శ్రీధర్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, సామర్ల కోట తహసిల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్న పొలాలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద ఏడు ఎకరాల 58 సెంట్లు భూమి కోల్పోతున్న 18 మంది రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఆర్ఓబి నిర్మాణంపై అభ్యంతరాలు చెప్పాలని ఆర్డిఓ శ్రీధర్ కోరారు. అయితే రైతులు తమ భూములకు మార్కెట్ రేటు కాకుండా బహిరంగ మార్కెట్లో ఉన్న విధంగా ధర ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆర్డీవో శ్రీధర్ మాట్లాడుతూ తాను ధర విషయంపై నిర్ణయించడానికి గ్రామ సభ నిర్వహించడం లేదని, ఎటువంటి అభ్యంతరాలు ఉన్న చెప్పాలని, ధర విషయమై వినతిపత్రం ఇస్తే ప్రభుత్వంకి తెలియజేస్తామన్నారు.

ఈ సభలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి (శ్రీను బాబు), గ్రామ నాయకులు నలమాటి జానకి రామయ్య, రైతులు రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఉన్నత విద్యకు 'కొత్త' గ్రహణం

ఉన్నత విద్యా వ్యవహారాల నిర్వహణకు విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) స్థానంలో ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పూనుకున్నది. ఆ సంకల్పంతోనే 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్' (వీబీఎస్‌ఏ) బిల్లును ప్రతిపాదించింది. యూజీసీ మాజీ సభ్యుడుగా ఆ ఉన్నత విద్యా సంస్థ రద్దుకు నేను ఒక్క కన్నీటి బొట్టు కూడా కార్చను. ఎందుకని? యూజీసీ ఒక విఫల వ్యవస్థ. విద్యావేత్తలేకాదు, విధాన రూపకర్తలు సైతం ఈ విషయమై ఏకాభిప్రాయంతో ఉన్నారు. అయితే జాతీయ నూతన విద్యా విధానం (ఎన్‌పీఏ)-2020 వాగ్దానం చేసినట్టుగా యూజీసీ స్థానంలో ఒక నూతన నియంత్రణ వ్యవస్థగా వీబీఎస్‌ఏ ఆవిర్భవిస్తే దానికి నేను సంతోషంగా మద్దతునిస్తాను. ఎన్‌పీఏ వాగ్దానం చేసిన సంస్థ ఎలా ఉంటుందో కూడా ఒకసారి గుర్తుచేస్తాను: 'వ్యవస్థలో నిరోధ సమతౌల్యాలను వ్యవస్థీకరించి, ప్రయోజనాల సంఘర్షణను సాధ్యమైనంతగా తక్కువ స్థాయిలో ఉంచుతూ అధికారాల కేంద్రీకరణను రూపుమాపే స్వతంత్ర, సాధికార సంస్థ ఒకటి ఉన్నతవిద్యా వ్యవస్థకు అత్యవసరం'. విచారకరమైన విషయమేమిటంటే ప్రస్తుతం పార్లమెంటు స్థాయీ సంఘం పరిశీలనలో ఉన్న ప్రతిపాదిత వీబీఎస్‌ఏ బిల్లు ఎన్‌పీఏ దార్శనికతకు విరుద్ధంగా ఉన్నది. కొత్త నియంత్రణ నిర్మాణం అధికారాల కేంద్రీకరణకు దోహదం చేసేదిగా ఉన్నది. ఇది ఉన్నత విద్య కేంద్రీకరణ, అధికార యంత్రాంగం పెరుగుదల, ఉన్నత విద్య వాణిజ్యీకరణకు దారి తీసేదిగా ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రస్తుత యూజీసీ వ్యవస్థకంటే రాబోయే వీబీఎస్‌ఏ వ్యవస్థ మరింత అధమమైనది. ఉన్నత విద్య సమున్నత లక్ష్యాల పరిపూర్తికి అది దోహదం చేయగలదని భావించడం ఒక భ్రమ మాత్రమే. 2010-3 సంవత్సరాల మధ్య యూజీసీ గౌరవ సభ్యుడిగా ఉన్న కాలంలో దేశ ఉన్నత విద్యా వ్యవహారాల నిర్వహణ ఎలా ఉంటుందో, అవి ఎలా నిర్దేశితమవుతాయో చాలా దగ్గరగా పరిశీలించే అవకాశం నాకు లభించింది. యూజీసీ ఒక అవినీతికర, అసమర్థ సంస్థ. ప్రయోజనాల సంఘర్షణ కూడా యూజీసీలో ముమ్మరంగా ఉన్నది. యూజీసీకి బాధ్యత వహించే విద్యావేత్తలు కేంద్ర ప్రభుత్వంలోని ఒక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ నుంచి ఫోన్ వస్తే చాలు, ఎంతో విధేయంగా లేచి నిలబడి మరీ మాట్లాడడం పరిపాటి. ఇది నమ్మవలసిన నిజం. యూజీసీ స్వయం ప్రతిపత్తి అనేది కాగితాలకే పరిమితమైన విషయం. యూజీసీలో మొట్టమొదటి అధికారిక ప్రయోజనాల సంఘర్షణకు మార్గదర్శకాలను ఆమోదింపజేయడం ఆ సంస్థ గౌరవ సభ్యుడిగా నేను సాధించిన ఏకైక విజయం. వాటి ప్రకారం, యూజీసీ కమిటీల సభ్యులు తమకు ఏవైనా సంభావ్య ప్రయోజన వైరుధ్యాలు ఉంటే వాటిని ప్రకటించాలి. తమకు భాగస్వామ్యం లేదా ప్రమేయమున్న సంస్థలకు సంబంధించిన నిర్ణయాల నుంచి వైదొలగాలి. అయితే నేను ప్రవేశపెట్టిన ఈ విధానమే నన్ను యూజీసీ నుంచి తొలగించేందుకు దారితీసింది! రాజకీయ క్రియాశీలత అన్న ఆరోపణపై నన్ను తొలగించారు. చెప్పవచ్చినదేమిటంటే యూజీసీ వ్యవస్థ ఉన్నతస్థాయి నుంచి సకల అధర్మాచరణలతో భ్రష్టుపట్టిపోయింది. దాన్ని పై నుంచి కింది దాకా సర్వసమగ్రంగా సంస్కరించవలసిన అవసరమున్నది. ఇది నా ఒక్కడి అభిప్రాయం మాత్రమే కాదు. 2009లో ప్రొఫెసర్ యశ్‌పాల్ నేతృత్వంలోని ఒక కమిటీ కూడా ఇటువంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేసింది. 'భారతదేశంలో ఉన్నత విద్య పునరుద్ధరణ, పునరుజ్జీవనం' పేరిట ఉన్న ఆ నివేదికను ప్రస్తుత సందర్భంలో చదవడం సత్ఫలితాల నివ్వగలదు. ఉన్నత విద్య ఒక వ్యాపార సరుకుకాదని, అది ఒక ప్రజా ప్రయోజనమని ఆ నివేదిక పేర్కొంది. విశ్వవిద్యాలయం ప్రాథమిక ఉద్దేశం జ్ఞాన సృష్టి, విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడం, ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడమని స్పష్టం చేసింది. ఉన్నత విద్యారంగం లాభాపేక్షతో నడిస్తే ఆ సమున్నత లక్ష్యాలను సాధించలేమని యశ్‌పాల్ కమిటీ అభిప్రాయపడింది. ఉన్నత విద్యారంగంలో ప్రమాణాలు నాణ్యమైనవిగా ఉండాలంటే ప్రభుత్వం నిధులు ఉదారంగా అందించాలని, విద్యా వ్యాపారీకరణ, విద్యా ప్రమాణాల పతనాన్ని అరికట్టేందుకు కఠినమైన నియంత్రణ ఉండాలని నివేదిక సిఫారసు చేసింది. ప్రస్తుత వీబీఎస్‌ఏ బిల్లు ప్రతిపాదనలు యశ్‌పాల్ కమిటీ సిఫారసులకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ బిల్లు చట్టంగా అమలులోకి వస్తే మూడు ప్రతికూల పరిణామాలు ఏకకాలంలో సంభవిస్తాయి: ఉన్నత విద్యా సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతాయి; బోధనా సిబ్బందికి విద్యా సంబంధ స్వేచ్ఛ కొరవడుతుంది; ఉన్నత విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం తగ్గిపోతుంది. ఇవి ఉన్నత విద్య ప్రజా ప్రయోజనాలను నెరవేరుస్తాయా? సామాజిక న్యాయానికి దోహదం చేస్తాయా? సమాధానాలు స్పష్టమే. ఉన్నత విద్యా వ్యవస్థకు సంబంధించి కొత్త శాసన నిర్మాణంగా ఉద్దేశించినప్పటికీ వీబీఎస్‌ఏ బిల్లు నిజానికి 2018లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్‌ఈసీఐ) కొత్త అవతారమే, సందేహం లేదు. హెచ్‌ఈసీఐ బిల్లు శాసనంగా రూపుదాల్చినప్పుడు అధికారాలు కేంద్రీకృతమై ఉన్నత విద్యావ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని, నిధుల లభ్యతను కోల్పోతుందని విద్యావేత్తలు, విద్యార్థిలోకం, రాజకీయ పక్షాల నుంచి తీవ్ర భయాందోళనలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఆ బిల్లును ఉపసంహరించుకోక తప్పలేదు. అధికారాల కేంద్రీకరణ సమస్య గురించి నేటి కొత్త బిల్లు పట్టించుకోలేదు. పైగా అదే లక్ష్యాన్ని అధికారాల కేంద్రీకరణ సాధించేందుకు మరింత సంక్లిష్ట సంస్థలను సృష్టించింది. సర్వాధికార హెచ్‌ఈసీఐకు బదులుగా మూడు వేర్వేరు సంస్థల రెగ్యులేటరీ కౌన్సిల్, అక్రిడిటేషన్ కౌన్సిల్, అకడమిక్ స్టాండర్డ్స్ కౌన్సిల్‌ను పర్యవేక్షించే వీబీఎస్‌ఏ అనే సర్వోన్నత సంస్థ ఉనికిలోకి రానున్నది.

## శ్రీ సీతారామాలయము నిర్మాణానికి శంకుస్థాపన

### - దుర్గాదేవి, ఆంజనేయ స్వామి విగ్రహాలు ప్రతిష్ట



**విశాఖ: సింహాచలం రోడ్డు శ్రీనివాస్ నగర్, (రాజధాని వార్తలు):** సింహాద్రినాథుడు కొండ దిగువున శ్రీనివాస్ నగర్‌లో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ దుర్గాదేవి వినాయక ఆలయ నిర్మాణానికి బుధవారం అట్టహాసంగా శంకుస్థాపన నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు రాపర్తి త్రివేణి వరప్రసాద్ కన్నా దంపతులు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పారిశ్రామికవేత్త బివి. కృష్ణారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత వీరంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శంకుస్థాపన కార్యక్రమం జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్మాణ నిర్వహకులు బలిరెడ్డి శ్రీనివాసరావు గంట్ల కనకరాజు మాట్లాడుతూ ఈ గ్రామంలో రామాలయం నిర్మించాలని ఎప్పటినుంచో భావిస్తున్నామన్నారు. వార్డ్ కార్పొరేటర్‌గా సేవలందించిన రాపర్తి కన్నా తమకు ఆ అవకాశాన్ని కల్పించారని అన్ని గ్రామాలను సమన్వయం చేసుకుంటూ ఇక్కడ ఆలయం నిర్మిస్తామన్నారు. సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పైన ఉండాలని తాను కోరుకున్నట్లు ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర ఆలయ సేవా సంఘం ప్రతినిధులు బలిరెడ్డి శ్రీనివాస రావు, గంట్ల. కనక రాజు, శివ గణేష్, పల్లా. రవి శంకర్ కుమార్, కర్రి. అప్పల రాజు, నామాల రాజ శేఖర్, బలిరెడ్డి. అరుణ్ కుమార్, కర్రి. విజయ్ ప్రశాంత్, ఎస్.త్రినాథ రావు, కర్రి కృష్ణ సాయి, రాపర్తి. ఎర్రి నాయుడు, రాపర్తి సూరిబాబు, నక్కా. సోమశేఖర్, గండ్రెడ్డి. రాము, సూరిశెట్టి. వీరు నాయుడు, గంట్ల సంతోష్ పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఉన్నత, నాణ్యత, సహజ కదలికకు, ఖచ్చితత్వమైన శస్త్రచికిత్స తోడుగా కేర్ హాస్పిటల్స్ విశాఖపట్నం శ్రీకారం

### - ఆంధ్రప్రదేశ్ తొలిసారిగా అత్యాధునిక పద్ధతిలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స ప్రారంభం - సహజ కదలికకు దగ్గరైన ఇంప్లాంట్ డిజైన్



CARE HOSPITALS





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కేర్ హాస్పిటల్స్, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్‌లోనే తొలిసారిగా మీడియల్ స్టెబిలైజ్డ్ (మీడియల్ పివట్) మోకాలి ఇంప్లాంట్ డిజైన్‌ను ఆధునిక రోబో టిక్ సర్జరీతో కలిపి ప్రారంభించింది. ఇది రాష్ట్రంలో జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలో ఒక కీలక ముందడుగు. ప్రముఖ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జన్ డాక్టర్ రవి చంద్ర వట్టిపల్లి నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. మీడియల్ స్టెబిలైజ్డ్ ఇంప్లాంట్ సూత్రాలను వెలిస్ రోబోటిక్ అసిస్టెడ్ సొల్యూషన్ నిర్దిష్టతతో కలిపి, ప్రతి రోగికి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా సంపూర్ణ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహి స్తున్నారు. భారతదేశంలో 50 ఏళ్లు దాటిన ప్రతి నలుగురిలో ఒకరికి మోకాలి ఆస్టియోఆర్థ్రైటిస్ లక్షణాలు కనిపిస్తున్నాయి. అందువల్ల మెరుగైన, దీర్ఘకాలిక మోకాలి మార్పిడి చికిత్సలపై డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటివరకు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన చాలా మంది రోగులు ఇలాంటి ఆధునిక రోబోటిక్ సాంకేతికత కోసం మెట్రో నగరాలకు వెళ్లవలిసి వచ్చేది. ఇప్పుడు కేర్ హాస్పిటల్స్, విశాఖపట్నంలో ఈ సౌకర్యం అందుబాటులోకి రావడంతో ప్రజలకు తమ ప్రాంతంలోనే ఆధునిక చికిత్స లభిస్తోంది. సాంప్రదాయ మోకాలి ఇంప్లాంట్లతో పోలిస్తే మీడి యల్ స్టెబిలైజ్డ్ డిజైన్ సహజ మోకాలి కదలికను అనుకరిస్తుంది. మోకాలి లోపలి భాగాన్ని స్థిరంగా ఉంచుతూ, బయటి భాగంలో నియంత్రిత కదలికను అనుమతిస్తుంది. రోబోటిక్ సాంకేతికతతో కలిపినప్పుడు మిల్లీమీటర్ కన్నా తక్కువ స్థాయిలో ఖచ్చితత్వం సాధ్యమవుతుంది. శస్త్రచికిత్స సమయంలో కండరాలు, లిగమెంట్ల సమతుల్యతను తక్షణమే అంచనా వేసి సరిచేయడం, సరైన అమరిక ప్రణాళిక రూపొందించడం, నడిచేటప్పుడు మరియు మెట్లు ఎక్కేటప్పుడు మెరుగైన స్థిరత్వం పొందడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి మాట్లాడుతూ, "ఆధునిక మోకాలి మార్పిడి శస్త్రచికిత్స లక్ష్యం కేవలం నొప్పి తగ్గించడం మాత్రమే కాదు. సహజ కదలిక, స్థిరత్వం, దీర్ఘకాల పనితీరు కల్పించడం కూడా ముఖ్యమే. మీడియల్ స్టెబిలైజ్డ్ విధానాన్ని రోబోటిక్ నిర్దిష్టతతో అమలు చేస్తే సహజ మోకాలి నిర్మాణాన్ని మరింత సమర్థంగా పునరుద్ధరించగలం. దీనివల్ల రోగులకు రోజువారీ పనుల్లో నమ్మకం పెరుగుతుంది, సమతుల్యత మెరుగవుతుంది, సహజమైన అనుభూతి లభిస్తుంది," అన్నారు. ఇటీవల విశాఖపట్నానికి చెందిన 62 ఏళ్ల రోగికి కేర్ హాస్పిటల్స్, హెల్త్ సిటీ, విశాఖపట్నంలో మెడియల్ స్టెబిలైజ్డ్ రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆయన మంచిగా కోలుకొని ఉన్నారు. మోకాలి స్థిరత్వం మెరుగై, సాధారణ కార్యకలాపాలకు త్వరగా తిరిగి చేరుకున్నారు. ఈ ప్రారంభ ఫలితాలు ఆధునిక ఇంప్లాంట్ డిజైన్‌ను రోబోటిక్ ఖచ్చితత్వంతో కలపడం వల్ల లభించే ప్రయోజనాలను మరింత బలపరిచాయి. ఈ కార్యక్రమం కినెటిక్ ఎలీట్ పేరిట ప్రత్యేక ప్రోటోకాల్ ద్వారా అమలు అవుతోంది. ఇది సర్జన్ల ఆధ్వర్యంలో ఖచ్చితత్వం, వ్యక్తిగతీకరణ, వేగవంతమైన కోలుకు, మెరుగైన శారీరక పనితీరుపై దృష్టి సారిస్తుంది. కేర్ హాస్పిటల్స్, విశాఖపట్నం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గార్లపాటి సుకేష్ రెడ్డి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ రోగులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన, ఆధారిత వైద్య సాంకేతికతను అందించడమే మా లక్ష్యం. మెడియల్ స్టెబిలైజ్డ్ రోబోటిక్ మోకాలి మార్పిడి కార్యక్రమం ప్రారంభం మా ఆధునిక సాంకేతికత, వైద్య నైపుణ్యం, రోగి కేంద్రిత సేవల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. విశాఖపట్నాన్ని ఆధునిక రోబోటిక్ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సల కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం," అని తెలిపారు. అత్యాధునిక పద్ధతిలో మోకాలి మార్పిడి చికిత్స కోరుకునే రోగులు ఇప్పుడు కేర్ హాస్పిటల్స్, హెల్త్ సిటీ, విశాఖపట్నంలో ఈ ఆధునిక ఇంప్లాంట్ డిజైన్ మరియు రోబోటిక్ సాంకేతికతను పొందవచ్చు. దీనివల్ల మరింత స్థిరమైన, సహజ అనుభూతి కలిగిన మోకాలి కదలిక, మెరుగైన చలనశక్తి, ఉత్తమ జీవన ప్రమాణాలు పొందే అవకాశం ఉంటుంది.

## కష్టకాలంలో ఉన్న జర్నలిస్టులకు అండగా నిలిచిన కంచర్ల

### - జర్నలిస్టుల పాలిట ఆపద్బాంధవుడు - మరోసారి దాతృత్వం చాటిన కంచర్ల



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జర్నలిస్టుల పట్ల అపారమైన అనురాగం, సేవా తత్వం కలిగిన సినీ నిర్మాత, కం చర్ల మీడియా గ్రూప్ అధినేత కంచర్ల మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో జర్నలిస్టులకు అండగా నిలుస్తూ "ఆపద్బాంధవుడు"గా పేరు గాంచిన ఆయన, తాజాగా జరిగిన ఘటనలో మానవత్వాన్ని ప్రతిబింబించారు. ఆరోగ్యం బాగోక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిఘా నేత్రం ఎడిటర్ పక్కీ రమేష్ పరిస్థితి గురించి సమాచారం సోషల్ మీడియా గ్రూపుల ద్వారా తెలుసుకున్న వెంటనే కంచర్ల స్పందించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా రూ.5,000 ఆర్థిక సహాయం అందించి తన సహృదయాన్ని చాటుకున్నారు. జర్నలిస్టులు ఎదుర్కొనే ఇబ్బందులను అర్థం చేసుకుని, ఎప్పుడూ వారికి అండగా నిలవడం కంచర్ల ప్రత్యేకతగా నిలిచింది. సహాయం కోసం ఎదురు చూడకుండా ముందుగానే స్పందించే ఆయన వైఖరి పట్ల జర్నలిస్టు వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ "అవసర సమయంలో వెంటనే స్పందించే కంచర్ల వంటి వ్యక్తులు ఉండటం మా అదృష్టం. ఆయన సేవలు ఆదర్శప్రాయమైనవి" అని అభిప్రాయం వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్నవారికి చేయూతనిచ్చే మనసు ఉన్నప్పుడే సమాజం ముందుకు సాగుతుందని కంచర్ల మరోసారి నిరూపించారు. ఇలా అనేక మందికి తన దాతృత్వాన్ని చాటుకున్న గొప్ప మనసున్న కంచర్ల అచ్యుత రావుకి అభినందనలు హ్యాట్సాఫ్ టు కంచర్ల.

## కరప మండల నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటు

### - అధ్యక్షునిగా పొట్నూరి సత్య దుర్గారావు ఎంపిక



**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం నాయి బ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. పెనుగుదురు గ్రామానికి చెందిన పొట్నూరి సత్య దుర్గారావు (దుర్గబాబు) అధ్యక్షునిగా ఎంపికయ్యారు. కరపలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో 23 గ్రామాల నుంచి సుమారు 50 మంది నాయకులు పాల్గొని, నూతన కార్యవర్గాన్ని ఏర్పరిచారు. ప్రధాన కార్యదర్శిగా కేసనకుర్తి మహేశ్, ఉపాధ్యక్షుడిగా వెలిగారపు వీరబాబు, సహాయకార్యదర్శిగా ముచ్చిమిల్లి వెంకట దుర్గారావు, కోశాధికారిగా గాకోట సూర్య సముద్రం సలరావు ఎన్నికయ్యారు. ఈ సంఘం జిల్లా, రాష్ట్ర సంఘాలతో అనుసంధానంగా పనిచేస్తుందని నాయకులు తెలిపారు. నాయి బ్రాహ్మణ కులవృత్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అధ్యక్షుడు దుర్గబాబు మాట్లాడుతూ, గ్రామాల్లో నాయి బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని, మండలంలో సామాజిక భవనం ఏర్పాటు, కులవృత్తి సామగ్రి సమావేశం, ఆరోగ్య భద్రతకు గ్రూప్ ఇన్సూరెన్స్‌లకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. వివిధ గ్రామాల నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో అత్యాచారం కేసు...నిందితుడికి జీవిత ఖైదు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని మోసం చేసి, బలవంతంగా శారీరకంగా అనుభవించి మోసం చేసిన కేసులో నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధించింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సామర్లకోట మండలం పెద్ద బ్రహ్మదేవం గ్రామానికి చెందిన పేపకాయల శ్రీరంగనాథ స్వామి అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమ పేరుతో మోసం చేసి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు నిరూపితమయ్యాయి. ఈ ఘటనపై బాధితురాలు 18 నవంబర్ 2023న సామర్లకోట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్సై పీవీఆర్ మూర్తి, ఇన్స్పెక్టర్ డి.సురేష్ దర్యాప్తు చేపట్టి 2023 నవంబర్ 23న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన రాజమహేంద్రవరం 8వ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి వై.బెన్నయ్య నాయుడు, నిందితుడిపై అభియోగాలు రుజువ య్యాయని తేల్చి బుధవారం జీవిత ఖైదు విధిస్తూ రూ.12 వేలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 3 సంవత్సరాల 6 నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. ఈ కేసులో ప్రజాప్రతినిధి న్యాయవాది కె. రాధా కృష్ణ రాజు, దర్యాప్తు అధికారి డి.సురేష్, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఎస్సై పీవీఆర్ మూర్తి, కోర్ట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయడం వల్లే నిందితుడికి శిక్ష పడినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కేసును విజయవంతంగా నడిపించిన పోలీసు సిబ్బందిని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అభినందించారు.

## ఏరియా ఆసుపత్రిలో నవ జాత శిశు విభాగం ప్రారంభం



**కావలి, (రాజధాని వార్తలు):** కావలి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశు విభాగాన్ని బుధవారం స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఘనంగా ప్రారంభించారు. అధునాతన సౌకర్యాలతో ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ఈ సెంటర్‌లో శిశువులకు అవసరమైన అన్ని వైద్య పరికరాలను సమకూర్చింది. ముఖ్యంగా తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు మరియు ముందస్తుగా జన్మించిన శిశువుల సంరక్షణ కోసం ప్రత్యేక యూనిట్లను ఏర్పాటు చేశారు. ఈ విభాగం కోసం ప్రత్యేకంగా ఇద్దరు డాక్టర్లను మరియు దాదాపు 10 నుండి 12 మంది స్టాఫ్ నర్సులను 24 గంటలు అందుబాటులో ఉండేలా నియమించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో వేల రూపాయలు ఖర్చు చేయకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలోని ఈ అత్యాధునిక సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కృషితో ఈ యూనిట్ కావలి ప్రజలకు ఒక వరంగా మారిందని ఆయన పేర్కొన్నారు.

# గుండెలు పిండేసిన ప్రియాంక చోప్రా!



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కేవలం వెండితెరపైనే కాదు. నిజ జీవితంలోనూ ఎంతో మందికి స్ఫూర్తినిస్తుంటారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు సామాన్య మధ్యతరగతి ప్రజల గుండెలను పిండేశాయి. సమాజంలో -విజయం- అనే పదానికి ఉన్న అర్థాన్ని ఆమె పూర్తిగా మార్చేసారు. ప్రతిరోజూ తమ ఇష్టం లేని పనిని కూడా బాధ్యత కోసం చేసేవారే అసలైన విజేతలని కొనియాడారు. -చాలా మందికి తాము చేసే ఉద్యోగాలంటే ఇష్టం ఉండదు. కానీ తమ కుటుంబాలను పోషించుకోవడానికి, పిల్లల భవిష్యత్తు కోసం, కడుపు నింపుకోవడం కోసం వారు ప్రతిరోజూ ఆ ఇష్టం లేని పనులకే వెళ్తుంటారు. అలాంటి వారు పడే కష్టం, వారు చూపే అంకితభావం నా దృష్టిలో అత్యంత గొప్ప విజయం అని పేర్కొన్నారు. కేవలం లక్ష్యాలను సాధించే వారు మాత్రమే విజేతలు కాదు. కడుపు నింపుకోవడానికి బాధ్యతలను మోసేవారు కూడా వీరులే అని పీసీ అభిప్రాయపడ్డారు. సాధారణంగా సెలబ్రిటీలు మీకు నచ్చిన పనినే చేయండి.. అప్పుడే విజయం వస్తుంది అని చెబుతుంటారు. కానీ ప్రియాంక మాత్రం చాలా మంది వాస్తవ జీవితాన్ని ప్రస్తావించారు. ప్రతి ఒక్కరికీ తమకు నచ్చిన పని చేసే అవకాశం దొరకదు. ఇష్టం లేకపోయినా ముఖంపై చిరునవ్వుతో బాధ్యతను నెరవేర్చే వ్యక్తిలో ఉండే ఆత్మస్థైర్యం సామాన్యమైంది కాదు.

ఆ పట్టుదలే వారిని నా దృష్టిలో ఒక సూపర్ హీరోని చేస్తుంది అని చెప్పుకొచ్చారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ ఒత్తిడిలో ఉన్న యువత, ప్రియాంక మాటలతో ఎంతో ఊరట పొందుతున్నారు. ఒక స్టార్ హోదాలో ఉండి కూడా సామాన్యుల కష్టాలను, వారి జీవన పోరాటాన్ని ఇంత సున్నితంగా అర్థం చేసుకోవడం ప్రియాంకలోని మానవత్వాన్ని చాటి చెబుతోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ప్రియాంక చోప్రా చేసిన వ్యాఖ్యలు సక్సెస్ అనే మాటకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది. కెరీర్‌లో ఎత్తుపల్లాలను చూసి కుంగిపోకుండా కుటుంబాన్ని కాపాడుకోవడమే అతిపెద్ద లక్ష్యంగా పెట్టుకుని పోరాడే ప్రతి సామాన్యుడికి ఆమె మాటలు ఒక పెద్ద సెల్యూట్‌లా నిలిచాయి. వెండితెరపై మెరిసే తారల వెనుక ఉండే గ్లామర్ కంటే, సామాన్యుడి చెమటలో ఉండే నిబద్ధతే మిన్న అని ఆమె నిరూపించారు. అందుకు గ్లోబల్ బ్యూటీకి హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. ప్రస్తుతం ప్రియాంక చోప్రా తెలుగు సినిమా వారణాసిలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సూపర్ స్టార్ మహేష్‌కు జోడీగా నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ కోసం హైదరాబాద్ టూ అమెరికా తిరుగుతోంది.

# తెలుగు ప్రేక్షకుల్ని తప్పు దారి పట్టించారు!



దురంధర్, దురంధర్ 2 సక్సెస్ తర్వాత భారతీయ సినీ పరిశ్రమల్లో రకరకాల డిబేట్లు ఊపిరాడనివ్వడం లేదు. దురంధర్ చిత్రంతో 1400కోట్లు అందుకుని.. దురంధర్-2 తో 2000 కోట్లు అందుకోబోతున్న దర్శకనిర్మాత ఆదిత్యాధర్ ని ఉదాహరణగా చూపిస్తూ చాలా విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే ఆదిత్యాధర్ దురంధర్ తీయక ముందే దశాబ్దాల క్రితం ఆర్జీవీ సత్య తీసిన విషయాన్ని మరువకూడదు. శివ, సత్య, క్షణక్షణం ఇవన్నీ దురంధర్ తరహా కల్ట్ క్లాసిక్‌లే. ఇప్పటిలా అప్పుడు శ్రుతిమించిన హింస, ఘోర రక్తపాతం లేదు కానీ ఆర్జీవీ టేకప్ చేసిన చాలా కథలు ఇంచుమించు మాఫియా, గూండాయిజం చుట్టూనే తిరిగాయి. అందుకే ఆర్జీవీ దురంధర్ సినిమా చూసిన తర్వాత తన సినిమా సత్యలోని కల్ట్‌కు ఎక్స్‌టెన్షన్ అని ఫీలయ్యారు. ఆదిత్యాధర్ ని తన శిష్యుడి లాంటి వాడని కూడా భావించాడు. అతడిపై బోలెడంత అవిభాజ్యమైన ప్రేమను కురిపించారు. అంతేకాదు.. తెలుగు సినిమా రొటీన్ కమర్షియల్ మూస ఫార్ములాల నుంచి బయటకు రావడం లేదని, అందుకే దురంధర్ 2 ఎవరూ ఊహించనన్ని సంచలనాలు సృష్టిస్తుందని వర్మ అంచనా వేసారు. ఈ సినిమా 2000 కోట్ల క్లబ్ లో చేరుతుందని చెప్పిన మొదటి మొనగాడు ఆర్జీవీ. ఉస్తాద్ భగత్ సింగ్‌ని మించి తెలుగు టెరిటరీలో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తోంది అంటే దీని అర్థం కల్ట్‌ని మెచ్చుకున్నట్టు రొటీన్ మూస కమర్షియల్ సినిమాలను ఇక అంగీకరించరని రుజువు అయినట్టు. ఒకప్పటిలా పవన్ కల్యాణ్ సినిమా.. మహేష్ సినిమా అనే రూల్స్ ఏవీ లేవు. స్టార్లకు ఫ్యాన్ బేస్ ఉండొచ్చు.. అభిమాన బలం ఎంతైనా ఉండొచ్చు.. కానీ అది బాక్సాఫీస్ వద్ద పాన్ ఇండియా సక్సెస్‌ని ఇవ్వలేదు. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించినప్పుడు మాత్రమే పాన్ ఇండియాలో దూసుకెళ్లడం సాధ్యమని నిరూపణ అవుతోంది. ఏది ఏమైనా దురంధర్ 2 విషయంలో ఆర్జీవీ అంచనా తప్పలేదు. అతడి అంచనా ప్రకారం.. ఈ సినిమా 1000 కోట్ల క్లబ్ ను అందుకుని 2000 కోట్ల క్లబ్‌లో కూడా చేరుతుందని ట్రేడ్ ఇప్పటికే చెబుతోంది.

# అన్నయ్య, చిన్న అన్నయ్య.. మెగా బ్రదర్స్ కోసం పవన్ భార్య ఇలా..





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. రీసెంట్‌గా ఇన్ స్టాగ్రామ్‌లో అడుగుపెట్టిన ఆమెకు మెగా అభిమానుల నుంచి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. అకౌంట్ ప్రారంభించిన కొద్ది గంటల్లోనే రెండు లక్షలకు పైగా ఫాలోవర్స్ చేరడం విశేషం. ఆమె పెట్టిన పోస్టులు మెగా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఆమె చేసిన ఒక ఎమోషనల్ పోస్టు చర్చనీయాంశమైంది. తన భర్త కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని ఎంతో హార్ట్ ఫుల్‌గా వివరించారు. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు అభిమానులను కదిలించాయి. వారితో కలిసి దిగిన ఫోటోలను షేర్ చేస్తూ, తన మనసులోని భావాలను పంచుకున్నారు అన్నా. "దాదాపు పదిహేనేళ్ల క్రితం ఈ కుటుంబంలోకి వచ్చినప్పుడు ఎలా కలిసిపోవాలో తెలియలేదు. ఎవరికేమని పిలవాలో కూడా అర్థం కాలేదు. అందుకే నా భర్తను అనుసరించి అన్నయ్య, చిన్న అన్నయ్య అని పిలవడం ప్రారంభించాను. మొదట అది మాట మాత్రమే. కానీ మెల్లగా అది నా మనసులోని భావంగా మారింది. నాకు సోదరుడు లేకపోయినా, జీవితం సైలెంట్‌గా నాకు ఇద్దరిని ఇచ్చింది" అంటూ అన్నా తన పోస్టులో పేర్కొన్నారు ప్రస్తుతం అన్నా కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మెగా ఫ్యాన్స్ ఆమె వ్యాఖ్యలను అభినందిస్తూ, ఫ్యామిలీ వాల్యూస్‌కు రిఫ్లెక్ట్ చేసేలా ఉన్నాయని కామెంట్లు చేస్తున్నారు. కాగా.. ఇన్ స్టాగ్రామ్‌లోకి వచ్చిన తర్వాత ఆమె చేసిన మొదటి పోస్టు సాధారణ పరిచయానికి చెందినదే. తన గురించి, తన ప్రయాణం గురించి వివరించారు. రెండో పోస్టులో మాత్రం పవన్‌తో కలిసి ఉన్న ఫోటోను పంచుకోవడం ద్వారా మెగా అభిమానులను ఆకట్టుకున్నారు. అలాగే తన బయోలో రష్యన్ హార్ట్, ఇండియన్ సోల్ అని పేర్కొనడం గమనార్హం. రష్యాలో జన్మించిన ఆమె, ఇండియన్ ఫ్యామిలీలోకి కోడలిగా వచ్చిన తర్వాత రెండు సంస్కృతులను ఫాలో అవుతూ జీవిస్తున్నానని వెల్లడించారు. ప్రేమ, కృతజ్ఞతతో జీవిస్తూ, ప్రతిరోజు కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందుకు సాగుతున్నానని చెప్పారు. చాలా కాలంగా సోషల్ మీడియాలోకి రావాలని అనుకున్నానని, అయితే ఇప్పుడు సరైన సమయం అనిపించిందని తెలిపారు. మెగాస్టార్ ఆశీస్సులు, తన భర్త పవన్ కళ్యాణ్ మద్దతుతో కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నానని పేర్కొన్నారు. అయితే పవన్ సోషల్ మీడియాలో ఉన్నప్పటికీ అభిమానులతో ఎక్కువగా ఇంటరాక్ట్ అవ్వడం అరుదు. ఈ నేపథ్యంలో అన్నా ఎంట్రీ అభిమానులకు మరింత ఆనందం కలిగించిందని చెప్పాలి. ఆమె ద్వారా పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విశేషాలు అభిమానులకు చేరుకునే అవకాశముందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఆమె అకౌంట్‌కు ఫాలోవర్స్ స్పీడ్‌గా పెరుగుతున్నారు. రాబోయే రోజుల్లో ఆమె మరింత యాక్టివ్‌గా ఉంటారని, ఫాలోవర్ల సంఖ్య కూడా రికార్డు స్థాయిలో పెరిగే అవకాశముందని అంతా అంచనా వేస్తున్నారు. మొత్తంగా అన్నా సోషల్ మీడియా ఎంట్రీ మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని చెప్పవచ్చు.

# పాటతో అడ్డంగా బుక్కైనా శ్రుతిహాసన్!



శ్రుతి హాసన్ - మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ మధ్య ఉన్న స్నేహం గురించి చాలా తక్కువ మందికి తెలుసు. వీరిద్దరూ చిన్నప్పుడు చెన్నైలోని ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శ్రుతి హాసన్ తన స్కూల్ రోజులను గుర్తు చేసుకుంటూ దుల్కర్ తనను సోంబీ అని పిలుస్తూ ఎలా ఆటపట్టించేవాడో గుర్తు చేసుకుంది. శ్రుతి హాసన్‌కు చిన్నప్పటి నుండి సంగీతంపై అమితమైన ఆసక్తి. దీంతో స్కూల్ రోజుల్లో ఒకసారి స్టేజ్ మీద ఆమె సోంబీ ఒక పాపులర్ సాంగ్‌ను పాడారు. ఆ పాట పాడే క్రమంలో ఆమె పలికించిన హావభావాలు, ఆ గొంతులో ఉన్న తీవ్రత చూసి స్కూల్ ఫ్రెండ్స్ అందరూ ఆశ్చర్యపోయారు. అప్పటి నుండి దుల్కర్ సల్మాన్ ఆమెను ఆటపట్టించడానికి సోంబీ అనే నిక్ నేమ్ పెట్టేశాడట. నేను ఆ పాటను ఎంతో ఇష్టపడి పాడాను. కానీ దుల్కర్ మాత్రం నన్ను చూసి నువ్వు నిజంగానే సోంబీలా ఉన్నావు అంటూ ఏడిపించేవాడు. స్కూల్ కారిడార్లలో నన్ను చూసినప్పుడల్లా సోంబీ.. సోంబీ అని పిలిచేవాడు. అలా ఆ ఒక్క పాటతో నేను మా స్కూల్ బ్యాచ్ మొత్తానికి సోంబీగా బుక్ అయి పోయాను అని శ్రుతి నవ్వుతూ చెప్పుకొచ్చారు. ఒక స్టార్ కిడ్ అయి ఉండి కూడా తన పాత జ్ఞాపకాలను ఇంత ఓపెన్‌గా పంచుకోవడం అభిమానులను ఆకట్టుకుంటోంది. దుల్కర్ సల్మాన్ కూడా పలు సందర్భాల్లో శ్రుతి హాసన్ గురించి ప్రస్తావిస్తూ ఆమె చిన్నప్పటి నుండి చాలా టాలెంటెడ్ అని ఏదైనా పనిని చాలా పట్టుదలగా చేసేదని కొనియాడారు. కేవలం ఆటపట్టించడమే కాకుండా వారిద్దరూ కలిసి స్కూల్ ప్రాజెక్టులలో కూడా పాలుపంచుకునేవారట. ఇప్పుడు ఇద్దరూ పాన్ ఇండియా స్టార్స్‌గా ఎదిగి, వేర్వేరు భాషల్లో రాణిస్తుండటం విశేషం. అయితే దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాదినేని దర్శకత్వంలో ఆకాశంలో ఒకతార అనే చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. సాత్విక వీరవల్లి అనే తెలుగు అమ్మాయి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇదే చిత్రంలో శ్రుతి హాసన్ ఓ కీలక పాత్రలో నటించడం విశేషం. ఇంతవరకూ శ్రుతిహాసన్-దుల్కర్ సల్మాన్ ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఆ రకంగా ఆకాశంలో ఒకతార ఇద్దరికీ తొలి సినిమా అవుతుంది. ప్రస్తుతం శ్రుతి హాసన్ మ్యూజిక్ కంటే నటనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి పని చేస్తోంది. అయితే మునుపటిలా నటిగా అవకాశాలు అందుకోలేకపోతుంది. కొత్త భామలు రావడం..వారు సక్సస్ అవ్వడంతో రేసులో బాగా వెనుకబడుతోంది. ప్రస్తుతం తెలుగులో సలార్ 2 ఒక్కటే కమిట్ అయింది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కావడానికి ఇంకా సమయం పడుతుంది. అలాగే రిలీజ్ అవ్వడానికి రెండేళ్లు సమయం పడుతుంది. మరి ఈలోగా మరో తెలుగు సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తుందా? అన్నది చూడాలి.

# జర్నలిస్టులకు పరామర్శ...అండగా ఉంటానని హామీ

**- పలువురికి ఆర్థిక సహాయం - విద్యా ప్రోత్సాహకాలతో రూ. 30 వేలు విరాళం**





**విశాఖ: అక్కయ్యపాలెం, (రాజధాని వార్తలు):** నిరంతరం సమాజాభివృద్ధి కోసం పాటుపడుతున్న జర్నలిస్టులకు తన పరిధి మేరకు అండగా ఉంటానని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు భరోసా ఇచ్చారు. ఈ మేరకు స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ పాత్రికేయులు?ప్రజా సంక్షేమ బావుట ఎడిటర్ పి సతీష్ బాబు తన భార్యతో కలిసి వాహనంపై ప్రయాణిస్తుండగా ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దీంతో ప్రస్తుతము సతీష్ బాబు వైద్య చికిత్స పొందుతున్నారు. అలాగే నిఘానేత్రం ఎడిటర్ పక్కి. రమేష్ అనారోగ్యం కారణంగా అక్కయ్యపాలెంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారు. వీరిద్దరిని బుధవారం గంట్ల శ్రీనుబాబు పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇద్దరు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యం పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. అలాగే వీరికి ఆర్థిక సహాయం అందించారు.

**విద్యా ప్రోత్సాహకాలు**

చికిత్స పొందుతున్న ఇద్దరు జర్నలిస్టులతో పాటు మరో ఇద్దరు జర్నలిస్టులు పిల్లల విద్యాభ్యాసం కోసం గంట్ల శ్రీనుబాబు 30,000 విరాళంగా అందజేశారు.

జర్నలిస్టులను వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్ని వర్గాలకు కేటాయిం చినట్లే సంక్షేమ ఫలాల ను జర్నలిస్టులకు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు గంట్ల శ్రీనుబాబుచెప్పారు. తన పరిధి మేరకు జర్నలిస్టులకు సహాయం అందిస్తున్నారని ఇందులో యూనియన్లకు ఎటువంటి సంబంధం లేదన్నారు.

# రైతులు రైతన్న నీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** రైతులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ పేర్కొన్నారు. బుధవారం పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ మరియు ఆత్మ సంయుక్తంగా రైతన్న నీ కోసం అవగాహన కార్యక్రమం ఏది సంజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా ఉన్న పంటలను ఎంపిక చేసుకుని సాగు చేయవలసినదిగా రైతులకు ఆయన సూచించారు. ఫార్మర్ రెజిష్టరీలో రైతులందరూ తప్పకుండా రిజిస్ట్రేషన్ వేయించుకోవాలని తద్వారా రాబోయే కాలంలో ఈ విశిష్ట సంఖ్య ఆధారంగా వ్యవసాయ శాఖ ద్వారా అందించే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సబ్సిడిపై ఎరువులు, ఇన్సెట్ నబ్సిట్లు, ఇతర వ్యవసాయ శాఖల ద్వారా అందించే సబ్సిడీలు అందించబడతాయని, కావున ప్రతీ ఒక్కరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని ఆయన సూచించారు. ఊబరైజేషన్ ద్వారా డ్రోన్లతో పురుగుమందుల పిచికారిని రైతులు తప్పనిసరిగా వినియోగంచుకోవాలని ఆయన తెలియజేశారు. రైతుల నుండి నీటి సమస్యలు, ఇతర సమస్యలు గురించి తెలుసుకుని ఆయా శాఖల అధికారులకు తెలియజేయడం జరుగుతుందని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె.సత్యశైలు, ఏఆఓ ఎన్.వి.వి. ప్రసాద్, కూటమి నాయకులు నూనె రామారావు, ఎలిశెట్టి నాని, దొరబాబు, మాదిరెడ్డి రామకృష్ణ, తోట రామకృష్ణ, సానిపిన రామకృష్ణ కూటమి నాయకులు, విఏఏలు, వీఆర్వోలు, జడ్సిఎస్ఎఫ్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ తీరంలో సరికొత్త కాఫీ రుచులు: "సన్ కేఫ్"ను ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చీ







**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగరంలోని సాగర తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో, అత్యాధునిక హంగు లతో సరికొత్త కాఫీ రుచులను పరిచయం చేస్తూ "సన్ కేఫ్" తన కార్యకలాపాలను ప్రారంభించింది. బీచ్ రోడ్ సమీపంలోని పాండురంగాపురంలో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌ను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అంతకుముందు కేఫ్ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

**అరకు కాఫీ రైతులకు అండగా ఉండటమే మా లక్ష్యం: డాక్టర్ శృతి**

ఈ సందర్భంగా కేఫ్ అధినేత డాక్టర్ శృతి మాట్లాడుతూ, కోస్టల్ బెల్ట్ ప్రాంతంలో కాఫీ సంస్కృతిని మరింత అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఈ కేఫ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా విశాఖ గిరిజన ప్రాంతమైన అరకు కాఫీ రైతులను ప్రోత్సహించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ఆమె స్పష్టం చేశారు. స్థానిక రైతులకు మద్దతుగా నిలుస్తూనే, నాణ్యమైన కాఫీని వినియోగదారులకు అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా "సన్ కేఫ్" ఫ్రాంచైజీలను విస్తరించే ప్రణాళికలో ఉన్నామని ఆమె వెల్లడించారు.

**ఆహ్లాదకరమైన వేదిక: సీపీ ప్రశంసలు**

నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ నగర వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో కాఫీ తాగుతూ సేద తీరడానికి సన్ కేఫ్ ఒక కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని ఆకాంక్షించారు. కొత్త రుచులను పరిచయం చేయడంతో పాటు, స్థానిక రైతాంగానికి అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కందుల నాగరాజు, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ బొడ్డేపల్లి రఘు, ఇతర ప్రముఖులు మరియు కేఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# "గ్యాస్ కష్టాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలి": హరీష్ కొడమంచిలి

**- సరఫరా లోపంతో ఇబ్బందుల్లో కుటుంబాలు - బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు సిలిండర్లు - తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**




**కొత్తపేట, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గరాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మేధావుల వర్గ ఫారం ప్రతినిధి హరీష్ కొడమంచిలి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, మాట్లాడారు "ప్రస్తుతం గ్యాస్ సరఫరా లోపం కారణంగా సామాన్య ప్రజలు, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు రోజువారీ జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు. వంట గ్యాస్ సిలిండర్ కోసం రోజులు పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరు మహిళలు ఉదయం నుంచే డీలర్ల వద్ద క్యూలలో నిలబడినా సిలిండర్ దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో కుటుంబాల్లో వంట చేయడం కూడా కష్టసాధ్యంగా మారుతోంది. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని కొందరు అక్రమంగా బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్లు నిల్వచేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. సాధారణంగా అందాల్సిన ధర కంటే రెట్టింపు, మూడింతలు ధరలకు సిలిండర్లు అమ్ముతుండటంతో పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఎంతోమంది రోజువారీ కూలీలు తమ సంపాదనలో పెద్ద భాగాన్ని గ్యాస్ కొనుగోలుకే వెచ్చించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక చిన్న చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, టీ స్టాల్స్ వంటి వ్యాపారాలు గ్యాస్ కొరత వల్ల మూతపడే పరిస్థితికి చేరుకున్నాయి. గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో వ్యాపారులు కస్టమర్లకు సరైన సేవలు అందించలేక నష్టాలు చవిచూస్తున్నారు. దీనివల్ల వారి ఉపాధి కూడా ప్రమాదంలో పడింది. కొందరు తిరిగి పాతకాలంలా మట్టి పొయ్యిలు, కట్టెలపై వంట చేసేందుకు వెళ్తున్న దుస్థితి కనిపిస్తోంది. ఇది పర్యావరణానికీ, ఆరోగ్యానికీ హానికరమని కూడా గమనించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. సరఫరా సరిగా లేకపోవడంతో ఒక సిలిండర్ కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలతో ఉన్న కుటుంబాలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గ్యాస్ సరఫరాను సమర్థవంతంగా నిర్వహించాలి. డీలర్ల వద్ద నిల్వలను పర్యవేక్షిస్తూ, ఎక్కడ కొరత ఉంటే వెంటనే అదనపు సరఫరా అందించాలి. ముఖ్యంగా బ్లాక్ మార్కెట్ దందాపై కఠిన చర్యలు తీసుకుని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అత్యవసరంగా స్పందిస్తేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. లేకపోతే ఈ గ్యాస్ సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉంది. ప్రజల జీవనం సులభం కావాలంటే గ్యాస్ సరఫరా వ్యవస్థను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడం అత్యంత అవసరం" అని హరీష్ కొడమంచిలి పేర్కొన్నారు.

# ఘనంగా చంద్రారెడ్డి కళాశాల 23వ వార్షికోత్సవం

**- వార్షికోత్సవాలకి హాజరైన పేరెంట్స్ తల్లిదండ్రులు**











**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు టౌన్ హాల్లో చంద్రా రెడ్డి కళాశాల 23 వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవాలకి కాలేజీలో విద్యార్థిని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు వచ్చిన అతిథులకు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కాలేజీ కరస్పాండెంట్ కోటంరెడ్డి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల ఏర్పాటుచేసి 23 సంవత్సరాలు పూర్తయిందని తమ కళాశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. విద్యార్థులకు అత్యున్నత విద్యాబోధన అందిస్తూ క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం మెరిట్ సాధించిన ఐదు మంది విద్యార్థులకు కళాశాల తరఫున ప్రోత్సాహ బహుమతులు అందజేస్తున్నామన్నారు. వార్షికోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశోధనలో నాణ్యత, సామాజిక ప్రయోజనం ముఖ్యం: వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (ఘాఖ)లోని 'రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్' ఆధ్వర్యంలో పరిశోధన విద్యార్థులతో వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముఖాముఖి చర్చించి, పరిశోధనల్లో అనుసరించాల్సిన ప్రామాణికాలపై దిశానిర్దేశం చేశారు.

వీసీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

నాణ్యమైన పరిశోధనలు: పరిశోధన విద్యార్థులు కేవలం పట్టాల కోసం కాకుండా, సమాజానికి ఉపయోగపడే మరియు నాణ్యమైన అంశాలపై దృష్టి సాధించాలని సూచించారు.

ఆధునిక సాంకేతికత: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తమ పరిశోధనా వ్యాసాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

నైతిక విలువలు: పరిశోధనలో నైతిక విలువలు (జ్ఞ్రఋఎం) మరియు సమయపాలన అత్యంత కీలకమని, వీటిని విస్మరించకూడదని స్పష్టం చేశారు.

నూతన ఆవిష్కరణలు: కొత్త ఆలోచనలకు, నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాలని, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

విద్యార్థుల సమస్యలపై సానుకూల స్పందన:

సమావేశంలో విద్యార్థులు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను వీసీ దృష్టికి తీసుకువచ్చారు.

ప్రధానంగా:

ల్యాబ్ సదుపాయాల మెరుగుదల, గ్రంథాలయ వనరుల విస్తరణ.

ఈ సమస్యలపై స్పందించిన వీసీ.. విద్యార్థుల ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

విశ్వవిద్యాలయం పరిశోధనాభివృద్ధికి అన్ని విధాలా మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ప్రతినిధి ఆచార్య సుజా ఎస్ నాయర్, విశ్వవిద్యాలయ అధికారులు, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

# 27న సీతారామ కళ్యాణం : నారాయణం శ్రీనివాస్



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం శ్రీమద్రామాయణ ప్రాంగణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని భక్తులందరూ పాల్గొనవలసిందిగా ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ కోరారు. ఈరోజు ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీరామనవమి వేడుకల ఉత్సవ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 27వ తేదీ చైత్రశుద్ధ నవమి శుక్రవారం ఉదయం 7.00 గంటలకు శ్రీ సీతారాముల వారికి స్నపన, 10.00 గంటలకు శ్రీ రామతారక మంత్ర హోమం, మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి జరుగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు వైఖానస ఆగమానుసారముగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ప్రముఖ ఆగమముల పండితులు వైఖానస ఆగమ వాచస్పతి కీ|| శే|| శ్రీమాన్ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు శిష్య బృందం వారిచే, తిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం వేద పండితులు, విద్యార్థుల వేద పఠనం నడుమ మరియు చైతన్య సోదరులు (విశాఖపట్టణం) వారిచే సాంప్రదాయ సంగీత, సాహిత్య సమ్మేళనంతో (విశాఖపట్టణం) శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం ప్రధాన అర్చకులు గోపినంబాళ శేషాచార్యులు వారి వ్యాఖ్యానంతో అంగరంగవైభవంతో అపురూపంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం, సాయంత్రం ఏడు గంటలకు ఊంజల్ సేవ జరుగుతుందని అన్నారు .ఊంజల్ సేవ సమ యంలో ఇవటూరి మెహర్ లత ఆధ్వర్యంలో మెహర్ మ్యూజిక్ అకాడమీ విద్యార్థులు శ్రీరామనామ సంకీర్తనామృతంతో అలరిస్తారని పేర్కొన్నారు. శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని 27వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల నుండి ఎన్‌సిఎస్ సినిమా థియేటర్ వద్ద, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల ఎన్‌సిఎస్ ఐనాక్స్ మల్టీప్లెక్స్ వద్ద నుండి రామనారాయణం శ్రీమద్రామాయణ ప్రాంగణం వరకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉత్సవంలో భక్తులందరూ పాల్గొని తరించాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో దేవాలయం అర్చకులు చాణక్య, మేనేజర్ శ్రీనివాసరాజు, పిఆర్ఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎస్టీ కమిషన్ చైర్మన్...వైద్య సేవలపై ఆరా

## - ఆసుపత్రి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి



**సీతంపేట, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో కమిషన్ సభ్యులు గుర్ల సునీత, కద్రక మల్లేశ్వరరావు, మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ పవర్ స్వప్న జగన్నాథ్‌తో కలసి పాల్గొన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేసిన చైర్మన్, రోగులకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లతో చర్చించారు. ఆసుపత్రిలోని విభాగాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, రోగుల తాకిడి పెరిగినప్పటికీ వైద్యులు మెరుగైన సేవలు అందిస్తున్నారని చైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరతతో పాటు మరికొన్ని మౌలిక వసతుల అవసరం ఉందని డాక్టర్లు కమిషన్ దృష్టికి తీసుకు వచ్చారు. కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్ పార్వతిపురం మన్యం జిల్లా సీతంపేట సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో అడవి తల్లి విగ్రహానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నల్ జగన్నాథ్, ఎస్టీ కమిటీ సభ్యులతో కలిసి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎన్ టి ఆర్ అడ్వెంచర్ పార్క్‌ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నల్ జగన్నాథ్, ఎస్టీ కమిటీ సభ్యులుతో తిలకించారు. పార్కులో 5డి మినీ థియేటర్లో చిత్ర ప్రదర్శన తిలకించి, బోటు షికారులో పాల్గొని పార్కు మొత్తం తిలకించి హర్షం వ్యక్తం చేశారు. గిరిజన గిరిజనేతరులకు ఈ పార్కు మంచి ఆహ్లాదాన్ని ఆనందాన్ని ఇస్తుందన్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఆసుపత్రి సిబ్బంది మరియు డాక్టర్లు వివరించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము. ముఖ్యంగా ఐటీడీఏ ద్వారా అవసరమైన వసతులను కల్పించి, సిబ్బంది కొరతను తీర్చి, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఏపీలో తృణ ధాన్యాల కొనుగోలు, సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ కోసం, ముఖ్యంగా నెల్లూరులో తృణ ధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం లోక్ సభలో ఈ మేరకు ఈ అంశంపై పలు వివరాలు కోరారు. ఏపీలో జిల్లాల నుండి సేకరించిన తృణ ధాన్యాల పరిమాణం, విలువ, సేకరణ ఏజెన్సీల వివరాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, నిల్వ మౌలిక సదుపాయాల వివరాలు, గిడ్డంగి సామర్థ్యం, ముతక ధాన్యాల సేకరణలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బంభానియా సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో తృణ/ముతక ధాన్యం సేకరణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహిస్తుందని, 2023-24, 2024-25 సంవత్సరాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో 214 కోట్ల విలువైన 65146 మెట్రిక్ టన్నుల జొన్నలు సేకరించగా నెల్లూరు జిల్లాలో 3.08 కోట్ల విలువైన 912 మెట్రిక్ టన్నులు సేకరించారన్నారు. ఇక రాగులకు సంబంధించి 2023-24, 2024-25 సంవత్సరాల్లో 6.69 కోట్ల విలువైన 1597 మెట్రిక్ టన్నులు సేకరించారన్నారు. ఇక 2023-24 ఖరీఫ్ లో రాష్ట్రంలో 244, రబీ కాలంలో 60, 2024-25 ఖరీఫ్‌లో 33, రబీ సీజన్‌లో 245 కేంద్రాలు ఏర్పాటు చేయగా నెల్లూరులో 6 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిరుధాన్యాల సేకరణను పెంచడానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. క్రింది చర్యలను తీసుకుందని చెప్పారు. చిరుధాన్యాల పంపిణీ కాలం/నిల్వ ఉండే కాలాన్ని గతంలో ఉన్న 3 నెలల నుండి 6-10 నెలలకు పెంచామని, చిరుధాన్యాల సేకరణను ప్రోత్సహించడానికి, సేకరణ దశలో పరిపాలనా ఛార్జీలను మీరాలో 1% నుండి 2%కి పెంచామన్నారు. 2023లో ప్రభుత్వం, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ద్వారా చిరుధాన్యాల సేకరణ పరిధిని విస్తరించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా, రాబోయే మూడు సంవత్సరాల పాటు (2023 నుండి) రాగి కనీస మద్దతు ధర (మీరా)పై ఆధారపడి, ఆరు చిన్న చిరుధాన్యాలైన కొర్రలు (కంగని/కాకున్), చీనా, కోడో మిల్లెట్ (కోడో), సామలు (కుట్కి), కుట్టు మరియు అమరాంథస్ లను చేర్చినట్లు పేర్కొన్నారు.

# జిల్లాలో తీవ్రంగా నష్టపోయిన కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - రైస్ మిల్లర్లు దల్లార్ల మాఫియా నుండి రైతాంగాన్ని కాపాడాలి

## - ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ షాన్వాజ్ డిమాండ్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంతపేటలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ షానవాజ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధులు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన వడగళ్ల వానకు సగం జిల్లాకుపైగా కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని అంతేకాకుండా ప్రభుత్వ నిర్ణయించిన గిట్టుబాటు ధరకు మిల్లర్లు కొనక పోవడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ప్రధానంగా కౌలుకు తీసుకొని ఎండనక వాననక కష్టపడి పండించిన ధాన్యం చేతికి వచ్చేసరికి వడగళ్ల వాన పడటంతో పంట తడిసిపోయి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం తక్షణం జిల్లాలో ఎంత మంది కౌలు రైతులు సాగు చేస్తున్నారు ఎంక్వయిరీ చేసి నష్టపోయిన కౌలు రైతులకు ఎకరాకు 10,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా రైస్ మిల్లర్లు దల్లార్ల మాఫియా నుండి రైతులను ప్రభుత్వం కాపాడాలని గిట్టుబాటు ధర ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ 17000 18 వేలకు మించి కొనడం లేదని పక్క రాష్ట్రం నుంచి వచ్చి కొనడానికి ప్రయత్నం చేస్తున్న వారిని రైస్ మిల్లర్లు దల్లార్ల మాఫియా అదేవిధంగా కాటాలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఒక



లారీ లోడు లోనే రాజుపాలెం నుంచి సంగం పోయే తలకే రెండున్నర టన్ను తేడా వచ్చిందని ఇంత మోసం దేశానికి అన్నం పెట్టే రైతే కన్నీరు పెడితే దేశానికి సమాజానికి మంచిది కాదని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి అధికారులను స్థానిక కొనుగోలు కేంద్రాలకు పంపించి గిట్టుబాటు ధరకు అమ్మించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని ప్రధానంగా కౌలు రైతులని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు పై కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి లీలామోహన్ నాయకులు సుబ్బరాయుడు పముజుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి వినియోగంపై ఉక్కుపాదం

## - బాల్య వివాహాల పట్ల కఠిన చర్యలు - పౌరులను జాగృతి చేసేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి






**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, జరిపించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే పౌరులు బాధ్యతగా వ్యవహరించేలా జాగృతులను చేయాలని, ఇందుకు ప్రత్యేక అవగాహన (డ్రైవ్) సదస్సులను నిర్వహించాలని కలెక్టర్ ఉద్బోధించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి, జిల్లా రహదారి భద్రతా సమన్వయ కమిటీ, బాల్య వివాహాల నిర్మూలన చట్టం అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీసు, రవాణా, అటవీ, ఎక్సైజ్ శాఖలు జాయింట్ ఆపరేషను నిర్వహించాలని తెలిపారు. బస్సులు, రైల్వే స్టేషన్లలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలు రవాణా, విక్రయం, సరఫరా చేసేవారికి కఠిన శిక్షలు పడేలా బలమైన ఆధారాలు సేకరించాలన్నారు. గంజాయి విక్రయించినా, వినియోగించినా బెయిల్ రాకుండా బైండోవర్ కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గంజాయి, ఇతర మత్తు పదార్థాల చెడు ప్రభావాలను వివరించాలని ఆయన ఆదేశించారు. అన్ని విద్యా సంస్థల వద్ద ఉన్న దుకాణాలను తనిఖీ చేసి మత్తు పదార్థాలు ఉంటే వెంటనే దుకాణాలను సీజ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. శాఖల వారీగా మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను రీల్స్ రూపంలో చేసి, వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలతో డ్రగ్స్ వినియోగంపై ర్యాలీ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. విద్యా సంస్థలకు దగ్గరలో ఉన్న మద్యం దుకాణాలను తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపే షాపులను మూసివేయించాలని అధికారులు కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పంచాయతీ వద్ద గల మైక్ సెట్ల ద్వారా గ్రామ గ్రామాన మత్తు పదార్థాలు, బాల్య వివాహాలు, మహిళల అపహరణ, బాల కార్మికుల నిర్మూలనలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలను నివారించడంలో సంబంధిత శాఖలు చేపట్టిన చర్యలపై కలెక్టర్ ఆరా తీసారు. మత్తు పదార్థాల నివారణపై జిల్లాలోని అన్ని విద్యా సంస్థలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎస్.సి. ఎస్టీ, బిసి వసతి గృహాల పర్యవేక్షకులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పీజీ, డిగ్రీ, నర్సింగ్, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల, ఐటిఐ విద్యార్థులతో పాటు 10, 9వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజలకు తెలిసిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా స్టిక్కర్లను ముద్రించి, బస్సులలో, ప్రముఖ కూడళ్ళల్లో అతికించాలని సూచించారు. ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా సేకరించే ప్రజాభిప్రాయ సేకరణలో శతశాతం సంతృప్తిగా ఉన్నట్లు స్పందన తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని పౌరులందరూ బాధ్యతగా వ్యవహరించేలా ఒక కార్యక్రమాన్ని రూపొందించి ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించాలని అన్నారు. రహదారి భద్రత నియమాలను కచ్చితంగా అందరూ పాటించేలా అవగాహన కల్పించాలని, పదే పదే తప్పులు చేసిన వారికి అపరాధ రుసుము విధించాలని అన్నారు. హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలను వివరించి, వాటిని వినియోగించేలా చైతన్యపరచాలని అన్నారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేయాలని అన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగరాదని, వివాహ వయసుకు ముందే వివాహం జరిపించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో జరిగే వివాహాల వివరాలు తెలుసుకొని, వివాహ వయసుకు ముందే జరిపించే బాల్య వివాహాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు. శుభలేఖలు ప్రింట్ చేసే ప్రింటర్లు, కళ్యాణ మండపాల యాజమాన్యాలు వధూవరుల వయసు నిర్ధారించుకొని వివాహాలు జరిపించాలని తేల్చిచెప్పారు. అలా కాకుండా వివాహాలు జరిపిస్తే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటిపై నిఘా ఉంచి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతీ ప్రభుత్వ శాఖ మత్తు పదార్థాల నివారణ, బాల్య వివాహాలు అరికట్టడం, బాల కార్మికులు నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

అనంతరం పీఎం భారత్ స్కీం 2026 పోస్టర్లు, బ్రోచర్లు, స్టిక్కర్లను ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవ్ రెడ్డి పాల్గొని జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీస్, సమన్వయ శాఖల సహకారంతో చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.మనీషా రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా రవాణా అధికారి టి.దుర్గా ప్రసాద్, జిల్లా ప్రజా రవాణ అధికారి శ్రీనివాసరావు, బిసి వెల్ఫేర్ అధికారి ఇ.అప్పన్న, కార్మిక శాఖ సహాయ కమిషనర్ పి.సువర్ణ, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త డా. జి.నాగభూషణరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, జిల్లా డీ-అడిక్షన్ సెంటర్ రవి కుమార్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వివరించిన మంత్రి కొలుసు పార్థసారథి

(మొదటి పేజీ తరువాయి)

తాలు కూడా కలిసి ఉంటాయి" అనే పదాలను చేర్చాలని తీర్మానించనున్నారు. జి.ఓ.ఎంఎస్.నం.29, WR (Projects-III) శాఖ, తేదీ: 7.6.2021 ద్వారా సేవింగ్స్ అకౌంటు పరిధిలో మంజూరైన రూ.606.03 కోట్లతో రెండు పనులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. ప్యాకేజీ 36 పాత కాంట్రాక్టర్ సరిగ్గా పని చేయకపోవడంతో అతన్ని తొలగించారు. ఆ మిగిలిన పనులు చేస్తేనే 55,608 ఎకరాలకు నీరు అందుతుంది. ఇక పుంగనూరు కెనాల్ విషయానికొస్తే.. అక్కడ ఊహించిన దానికంటే ఎక్కువగా గట్టి రాళ్లు బయటపడటం, మట్టి సరిగ్గా లేకపోవడం వల్ల దాన్ని మార్చాల్సి రావడం, గట్లు వెడల్పు చేయాల్సి రావడం వల్ల ఖర్చు 51% పెరిగింది. కాలువ డిజైన్ ప్రకారం పని జరగాలంటే ఈ మార్పులు తప్పనిసరి. క్షేత్రస్థాయిలో కాలువను పరిశీలించినప్పుడు గట్లు వెడల్పు చేయాల్సి రావడం, ఎక్కువ గట్టి రాళ్లు బయటపడటం, పనికిరాని మట్టిని తీసేసి కొత్త మట్టి పోయాల్సి రావడం వల్ల ఈ ఖర్చు పెరిగింది. కాలువ ద్వారా నీటి ప్రవాహం సాఫీగా జరిగి రిజర్వాయర్‌కు నీళ్లు చేరాలంటే ఈ మార్పులు తప్పనిసరి అని ఇంజనీర్ల కమిటీ తేల్చి చెప్పింది. కర్నూలు జిల్లాలో గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ పరిధిలో 7 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల 'ఆపరేషన్ & మెయింటెనెన్స్' పనులకు 2025-26 సంవత్సరానికి రూ.440.60 లక్షలతో అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. తుంగభద్ర కాలువ కింద సాగునీరు అందని పొలాలకు (గ్యాప్ ఆయకట్టుకు) ఈ 7 ఎత్తిపోతల పథకాలే ప్రాణాధారం. పంపులు, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ పాడైపోకుండా వాటిని ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేస్తేనే రైతులకు నిరంతరాయంగా నీళ్లు అందుతాయి. పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌లో కెఎం 74.000 నుండి కెఎం 165.800 వరకు ఉన్న ఆఫ్ టేక్ పాయింట్లు మరియు ఇతర అతిసున్నిత ప్రాంతాల వద్ద నీటి నిర్వహణ సంవత్సరం 2025-26లో తేదీ 25.08.2025 నుండి 10.02.2026 వరకు నిర్వహించిన వాచ్ అండ్ వార్డ్ సేవలకు రూ.27.440 లక్షల చెల్లింపుకు పరిపాలన ఆమోదాన్ని రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. చెర్లోపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలను వదిలినప్పుడు, కాలువల వద్ద నిఘా పెట్టడానికి సిబ్బంది కొరత ఉంది. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు రైతులు అక్రమంగా సైఫన్ పైపులు వేసి రాత్రిపూట నీళ్లను దొంగిలిస్తున్నారు. దీనివల్ల కిందనున్న చెరువులకు నీరు చేరట్లేదు. దీన్ని అడ్డుకుని కాలువ వెంబడి గస్తీ కాయడానికే ఈ లస్కర్లను నియమిస్తున్నారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు భూమి మరియు కాలనీల రూపంలో పునరావాసం కల్పించేందుకు రంపచోడవరం డివిజన్, పోలవరం జిల్లాలోని గంగవరం, అడ్డతీగల మరియు రాజవొమ్మంగి మండలాల్లో గుర్తించిన భూముల ధరను ఎకరాకు రూ.4,20,000/-కు పెంచడానికి డిస్ట్రిక్ట్ కలెక్టర్, పోలవరంకు అనుమతి ఇవ్వడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. భూ సేకరణ, పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013లోని సెక్షన్లు 26 నుండి 30 మరియు ఫస్ట్ షెడ్యూల్ ప్రకారం మొత్తం 4,520.52 ఎకరాల భూ సేకరణకు ఎకరాకు రూ.12,50,000/- పరిహారం చొప్పున మొత్తం రూ.565.06 కోట్లు అవసరమవుతాయి. ఈ ఏరియాలో భూముల అమ్మకాలు ఎక్కువగా జరగకపోవడం వల్ల రికార్డుల్లో ధర కేవలం రూ. 1.13 లక్షలు మాత్రమే ఉంది. ఇంత తక్కువకు భూములు ఇవ్వబోమని రైతులు వ్యతిరేకించారు. అయితే 2023లో నేషనల్ హైవే వేసినప్పుడు పక్కనే ఉన్న రైతులకు ఎకరాకు 12-15 లక్షల దాకా పరిహారం వచ్చింది. దాన్ని ప్రాతిపదికగా తీసుకుని, న్యాయబద్ధంగా ఈ రేటు పెంచారు. తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాల పంపిణీపై ప్రస్తుతం ట్రిబ్యునల్‌లో వాడివేడి వాదనలు జరుగుతున్నాయి. మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకుండా బలంగా వాదించడానికి అడ్వకేట్ జనరల్ (ూా+) సలహా మేరకు జైదీప్ గుప్తా, ముకుల్ రోహత్గీ లాంటి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయకోవిదులను ప్రభుత్వం బరిలోకి దింపింది. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్, హైదరాబాద్‌కు అగ్రిమెంట్ నం.3/2021-22, తేదీ:28.10.2022 ప్రకారం అప్పగించిన 'పోలవరం లిఫ్ట్ స్కీమ్' పనిని కొనసాగించడానికి ఆమోదం తెలిపింది. కరువు సమయంలో పోలవరం అడుగు భాగం నుంచి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు తాగునీరు ఇవ్వడానికి ఇది ముఖ్యం. ప్రస్తుతం పనులు 17% పూర్తయ్యాయి. పోలవరం రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో నీళ్లు నింపకముందే, పంప్ హౌస్ లాంటి నిర్మాణ పనులు పూర్తి చేయాలి. నీళ్లు నింపాక ఈ పనులు చేయడం ఇంజనీరింగ్ పరంగా కుదరదు కాబట్టే దీన్ని ఆపకుండా కొనసాగించడానికి అనుమతి ఇచ్చారు. కడప జిల్లాలో 2400 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించనున్న కొప్పోలు పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ కోసం గండికోట రిజర్వాయర్ నుంచి నీటిని కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

**రెవెన్యూ శాఖ:**

ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా సీతారామపురం (M), గంగవరం (V)లో Sy.No.67-2లో 14.32 సెంట్ల ప్రభుత్వ భూమిని పరిహార ఆటవీకరణ కార్యక్రమం కింద అటవీ శాఖకు ఉచితంగా బదిలీ చేయడానికి ఆమోదం తెలిపింది. చేజర్ల స్పిల్‌వే టెయిల్ చానల్ నుండి కందలేరు రిజర్వాయర్ వరకు తవ్వకంలో 4.86 హెక్టార్ల అటవీ భూమి మళ్ళించబడటానికి పరిహారంగా ఈ బదిలీ జరుగుతుంది. ఇరిగేషన్ పనుల కోసం పోయిన అటవీ భూమికి ప్రత్యామ్నాయంగా ఈ 14 ఎకరాలు ఇచ్చారు. ఇక్కడ ఎలాంటి ఆక్రమణలు లేవు. ఇక హాస్పిటల్ విషయానికొస్తే..సంస్థ తమ సొంత ఖర్చులతో 20 పడకల ఆసుపత్రి కట్టి, స్థానిక పేదలకు పూర్తి ఉచితంగా వైద్యం అందిస్తుంది. భవిష్యత్తు వాళ్లు ఫ్రీ వైద్యం చేయకపోతే.. భూమికి డబ్బులు తీసుకున్నా సరే ఆ భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుంది. నంద్యాల జిల్లాలో పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఇకోరెన్ ఎనర్జీ అనే ఒకే కంపెనీకి ఒకే రకమైన నిబంధనలతో ప్రభుత్వ భూములను లీజుకు ఇస్తూ తీసుకున్న నిర్ణయాలు ఇవి. ఈ భూములన్నీ ఎందుకూ పనికిరాని మెట్ట భూములు. నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం మరియు పెండేకల్ పరిసర గ్రామాల్లో Sy.No.225/C, 342 మొదలైనవాటిలో 27.83 సెంట్ల ప్రభుత్వ భూమిని M/s ఇకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా 168.30 విండ్ పవర్ ప్రాజెక్ట్ కోసం NREDCAP కు లీజు పద్ధతిలో ఎకరాకు సంవత్సరానికి రూ.31,000/- చొప్పున, ప్రతి రెండు సంవత్సరాలకు 5% పెంపుతో గరిష్ఠంగా 30 సంవత్సరాల కాలానికి జి.ఓ.ఎంఎస్.నం.37, ఎనర్జీ శాఖ, తేదీ:30.10.2024 ప్రకారం కేటాయించడానికి ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ ద్వారా కడప, కర్నూలు జిల్లాల్లో ఒక్కోటి 1000 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న అల్ట్రా మెగా సోలార్ పార్కులకు సంబంధించిన భూ కేటాయింపులు ఇవి. సోలార్ పవర్ పాలసీ ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ వాళ్లకు పూర్తిగా అమ్మేయకుండా కేవలం లీజు పద్ధతిలోనే ఇవ్వాలన్న నిబంధన ఆధారంగా ఈ నిర్ణయాలు తీసుకున్నారు.

వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం (M), పొన్నంపల్లి (V)లో న్రావీ No.46 (Sy.No.192) మొదలైన వాటిలో 466.54 సెంట్ల ప్రభుత్వ భూమిని MD&CEO, APSPCL, తాడేపల్లి, గుంటూరుకు 1000 MW సోలార్ పవర్ ప్రాజెక్ట్ స్థాపన కోసం 2016 నాటి మార్కెట్ విలువపై 10% లీజు అద్దె చొప్పున, ప్రతి 5 సంవత్సరాల బ్లాక్‌కు 10% పెంపుతో 33 సంవత్సరాల లీజు పద్ధతిలో జి.ఓ.ఎంఎస్.నం.571, Revenue (Assign.I) శాఖ, తేదీ:14.09.2012 ప్రకారం కేటాయించడానికి ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం సకునాల గ్రామంలో LPM No.561, 614 మొదలైనవాటిలో 737.66 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 1000 MW కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్క్ స్థాపన కోసం 2,00,000/- రూపాయల మార్కెట్ విలువపై 10% చొప్పున అంటే ఎకరాకు సంవత్సరానికి రూ.20,000/- లీజు అద్దె చొప్పున, ప్రతి 5 సంవత్సరాలకు 10% పెంపుతో 33 సంవత్సరాల లీజు పద్ధతిలో జి.ఓ.ఎంఎస్.నం.571, Revenue శాఖ, తేదీ:14.09.2012 ప్రకారం కేటాయించడానికి ఆమోదం తెలిపింది.

**ఇంధన శాఖ:**

జి.ఓ.ఎంఎస్.నం.15, ఎనర్జీ శాఖ, తేదీ:11.03.2026 మరియు జి.ఓ.ఎంఎస్.నం.16, ఎనర్జీ శాఖ, తేదీ:11.03.2026 ద్వారా జారీ చేసిన ఉత్తర్వులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఏర్పాటు చేసే పునరుత్పాదక ఇంధన తయారీ జోన్లకు (REMZ - అంటే సోలార్ ప్యానెళ్లు, బ్యాటరీలు లాంటివి తయారు చేసే పరిశ్రమలు) ఇకనుంచి ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ బదులు నెడ్‌క్యాప్‌ను నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ జారీ చేసిన జీవోలను క్యాబినెట్ ఆమోదించింది. దీనివల్ల కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకోవడం, పనులకి అనుమతులు ఇవ్వడం మరింత సులభం అవుతుందని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వుల ముఖ్య ఉద్దేశం ఏమిటంటే.. రాష్ట్రంలో ఏర్పాటు చేసే పునరుత్పాదక ఇంధన తయారీ జోన్లకు REMZ - అనగా సోలార్ ప్యానెళ్లు, విండ్, బ్యాటరీలు, ఎలక్ట్రోలైజర్లు తయారు చేసే పరిశ్రమలు) ఇకనుంచి ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ బదులు నెడ్‌క్యాప్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించారు. క్లీన్ ఎనర్జీ పాలసీ కింద అనుమతులు ఇవ్వడం తదితర పనులన్నీ ఇప్పటికే నెడ్‌క్యాప్ చూసుకుంటోంది కాబట్టి, పనుల్లో గందరగోళం లేకుండా కేంద్రీకరించడానికి ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకోవడం మరింత సులభం అవుతుంది. ఈ కొత్త విధానంలో భాగంగా ప్రకాశం జిల్లా బల్లికురవ, సంతమాగులూరు మండలాల పరిధిలోని (కుందూరుగుడిపాడు, ముక్తేశ్వరం) సుమారు 1000 ఎకరాల భూమిలో ఈ భారీ తయారీ పరిశ్రమల జోన్‌ను ఏర్పాటు చేయనున్నారు.

**ఉన్నత విద్యా శాఖ :**

రాష్ట్రంలో ప్రైవేట్ కోచింగ్ సంస్థల నియంత్రణ, రిజిస్ట్రేషన్ మరియు పర్యవేక్షణ కోసం 'ది ఆంధ్రప్రదేశ్ కోచింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ అండ్ కంట్రోల్) రూల్స్, 2026' ముసాయిదా నోటిఫికేషన్ జారీకి ఆమోదం లభించింది. ఈ నిబంధనల ద్వారా అన్ని కోచింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుంది, దీనివల్ల విద్యా వ్యవస్థలో పారదర్శకత మరియు జవాబుదారీతనం పెరుగుతుంది. ముఖ్యంగా విద్యార్థులపై విద్యాపరమైన ఒత్తిడిని తగ్గించి, ఆందోళన మరియు ఆత్మహత్యలను నివారించడానికి కౌన్సెలింగ్ సేవలు మరియు మానసిక ఆరోగ్య మద్దతును ఈ నిబంధనలు తప్పనిసరి చేస్తాయి. అంతేకాకుండా, సంస్థలు నాణ్యమైన బోధనతో పాటు కనీస మౌలిక సదుపాయాలు మరియు భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. విద్యార్థుల మధ్య అనారోగ్యకరమైన పోటీని పెంచే బ్యాచ్‌ల విభజన, అవాస్తవ లక్ష్యాల నిర్దేశం వంటి అవాంఛనీయ పద్ధతులను నిరోధించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగంతో పాటు, క్షేత్రస్థాయిలో ఈ నిబంధనల అమలును పర్యవేక్షించడానికి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan